www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 120 ఆదివారం, సెప్టెంబర్ 13, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## వినాయక మండపాలకు
# ఉచిత విద్యుత్

● నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం ● గణేశ్ ఉత్సవాలపై రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్ 12 :** వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మిగతా2లో...



## ఉత్సాహంగా బీఆర్ఎస్
# మాక్ అసెంబ్లీ

సర్కారుపై విమర్శలు, చురకలు, జోకులు

ఉత్సాహంగా బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

సీఎం పాత్రలో తలసాని

మంత్రి ఉత్తమ్ పాత్రలో పల్లా

రెవెన్యూ మంత్రి పొంగులేటిని ఇమిటేట్ చేసిన గంగుల

**హైదరాబాద్,సెప్టెంబర్ 12:** శాసనసభ నుంచి సస్పెండైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు పోటీగా మాక్ అసెంబ్లీని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం లోపాలను, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రధానంగా మాక్ అసెంబ్లీ ఫోకస్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భారీనీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యంగా ఇది సాగింది. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మిగతా2లో...

## 'దిల్లీ డిక్లరేషన్'కు
# ఆమోదముద్ర

● బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం ● డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ ● పహల్గామ్ దాడిని ఖండిస్తూ బ్రిక్స్ ప్రకటన ● ప్రధాని నరేంద్ర మోదీ దౌత్య విజయం ● భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు ● ఘనంగా ప్రారంభమైన బ్రిక్స్ సమావేశాలు

● పుతిన్, జిన్‌పింగ్ లకు మోదీ ఘన స్వాగతం




**న్యూఢిల్లీ,12 :**భారత రాజధాని న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మం డపం వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. సమావేశంలో న్యూ దిల్లీ డిక్లరే షన్ 2026కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావే శానికి ఆతిథ్యం ఇచ్చిన భారత్‌కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు. మిగతా2లో...

## సుద్దాల అశోక్ తేజకు 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారం



2లో

## అందుబాటులోకి
# హైడ్రా అధికారిక పోర్టల్

ఒకే వేదికపై పౌర సేవల సమాచారం

వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కమిషనర్ ఏవీ రంగనాథ్



**హైదరాబాద్,సెప్టెంబర్ 12 :** హైడ్రా అందిస్తున్న సేవల వివరాలతో పాటు కార్యకలాపాల సమాచారాన్ని ఒకే వేదికపై తెలుసుకునేలా అధికారిక పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం అధికారిక వెబ్‌సైట్ (https:// hydraa.telangana .gov.in/) ప్రారంభించారు. హైడ్రాకు సంబంధించిన వివిధ సేవలు, అధికార పరిధి, చెరువుల హద్దులు, కాలువల వివరాలు, ప్రభుత్వ భూములు, విపత్తు నిర్వహణ సమాచారం, క్షేత్రస్థాయి కార్యకలాపాలను పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు. పోర్టల్‌లో మిగతా2లో...

## సిఎం రేవంత్‌రెడ్డి అవినీతిని
# బయటపెడతా...

- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,సెప్టెంబర్12 :**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అవినీతి సామ్రాట్.. బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

మిగతా2లో...

## రాష్ట్రవ్యాప్తంగా మరో వారం
# రోజుల పాటు వర్షాలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 12 :** తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ మిగతా2లో...

## దసరాకు కొత్త
# పింఛన్ల పంపిణీ

● తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం ● కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు ● ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్,సెప్టెంబర్ 12 :** తెలంగాణలో కొత్త పించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖారారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు

మిగతా2లో...

## ఆదిలాబాద్ విమానాశ్రయ
# పనులు వేగవంతం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ



2లో

# 'ఢిల్లీ డిక్లరేషన్'కు ఆమోదముద్ర

(మొదటి పేజీ తరువాయి)

భారత్ న్యూ ఢిల్లీ డిక్లరేషన్ కు కూటమిలోని ఏ దేశం కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ అంశాలపై సభ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ న్యూ ఢిల్లీ డిక్లరేషన్ కు ఏకాభిప్రాయం లభించడం భారత్ కు అతిపెద్ద దౌత్య విజయంగా నిలుస్తుందని అన్నారు. అంతర్జాతీయ విధానాలు, ఆర్థిక సహకారం, శాంతిభద్రతలపై సభ్య దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ నిర్ణయం చాటిచెబుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదని మోదీ స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని సూచించారు. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లేందుకే ప్రయత్నిస్తామని ప్రధాని తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. అధికారాలు, విశేషాధికారాలు ఉన్న అగ్ర దేశాల వ్యవస్థను రాబోయే 20 ఏళ్లలో ఒక భాగస్వామ్య వేదికగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిక్స్ సభ్య దేశాల కోసం ఒక సురక్షితమైన డిజిటల్ రిపోజిటరీ (డేటాబేస్) సృష్టించగలమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సంస్కరణల దిశానిర్దేశం చేయడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషించాలన్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను, అంగీకరించిన అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి 'బ్రిక్స్ కంటిన్యూటీ, ఇంప్లిమెంటేషన్ మెకానిజం' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కష్టకాలంలో ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలకు ఈ కూటమి ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఇక రెండు రోజుల పాటు జరిగే ఈ 18వ బ్రిక్స్ సమావేశంలో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 21 దేశాలు పాల్గొన్నాయి. అయితే విభేధాలు పక్కన పెట్టి మరీ ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలు న్యూ ఢిల్లీ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం కీలకంగా మారింది. న్యూ ఢిల్లీ డిక్లరేషన్ లోని కీలక విషయాలు చూస్తే.. ప్రపంచ వాణిజ్య సంస్థల నిబంధనలకు విరుద్ధంగా, వాణిజ్యాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్ష సుంకాలు పెరగడంపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి ఏకపక్ష చర్యలను బ్రిక్స్ దేశాలు ఖండించాయి. అలాగే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధాలు, ఘర్షణలను శాంతి యుతంగా, దౌత్య పరంగా మాత్రమే పరిష్కరించుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని బ్రిక్స్ కూటమి స్పష్టం చేసింది. అలాగే ప్రపంచంలో నెలకున్న సమస్యలపై వివిధ దేశాలు చూసే దృక్కోణాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపాయి. దాంతోపాటు అంతర్జాతీయ సమస్యలపై శాంతి యుత చర్చలు, భాగస్వామ్యాన్ని నొక్కి చెప్పాయి. అలాగే గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది క్రిమినల్ చర్య అని ఎప్పటికీ క్షమించరానిదాని తెలిపాయి. ఈ ఘోర ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరెందరో గాయపడినట్లు వివరించాయి. ఇలాంటి ఉగ్రవాద చర్యలను అసలు ఉపేక్షించేది లేదని బ్రిక్స్ కూటమి దేశాలు స్పష్టం చేశాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఎదుర్కొనేందుకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించాయి. వీటితోపాటు మారుతున్న, వర్తమాన ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని బ్రిక్స్ దేశాలు డిమాండ్ చేశాయి. భారత్ నేతృత్వంలో ఈ బ్రిక్స్ సదస్సు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తీర్మానించాయి. ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని ఢిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది. వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# ఉత్సాహంగా బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

మాక్ అసెంబ్లీకి మాణిక్‌రావు స్పీకర్‌గా వ్యవహించారు. ఆయా పాత్రలు పోషించిన ఎమ్మెల్యేలు పదునైన విమర్శలు చేస్తూనే జోకులు వేస్తూ నవ్వులు కురిపించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలు చేయకపోవడంతో సీఎం, మంత్రులపై చురకలంటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాత్రలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసారి శ్రీనివాసయాదవ్ ఒదిగిపోయారు. హైదరాబాద్ యాసలో సీఎంపై విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి సీఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత కీలకమైన విషయాల్లో ఆయన చెప్పిన మాటలను వ్యంగ్యంగా మాట్లాడుతూ నవ్వులు పూయించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాత్రలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి మెరిశారు. ఒక సందర్భంలో ఉత్తమ్ తాను ప్రిపేర్ కాలేదంటూ చెప్పిన విషయాన్ని పల్లా జోకులు జోకులుగా చెప్పి నవ్వించారు. కాళేశ్వరం ప్రాజెక్టుల విషయంలోనూ ఆయన తీవ్రమైన విమర్శలు గుప్పించారు. 22ఏపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత్రను మాజీ మంత్రి గంగుల కమలాకర్ పోషించారు. భూములను కొల్లగొట్టేందుకు వేలాది ఎకరాలను 22ఏలో పెట్టారంటూ విమర్శలు గుప్పించారు. మాక్ అసెంబ్లీ లో సీఎం పాత్రధారి తలసాని మాట్లాడుతూ తాము 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నాం.. కానీ 25 ఏండ్లు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని, ఈ సమయంలో ఎప్పుడైనా అమలు చేస్తామంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ తో సమస్య, పార్టీలోసమస్య, చివరకు బీఆర్ఎస్‌తోనూ సమస్యే ఉందన్నారు. ఇలా తనకు ఎన్నో సమస్యలు ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరంతో సహ ప్రాజెక్టులన్నీ నాటి ప్రధాని ఇందిరాగాంధీ నిర్మించినవేనని ఎద్దేవా చేశారు. అందర్నీ తొక్కుకుంటూ ముఖ్యమంత్రి వరకు ఎలా వచ్చాననే విషయాన్ని అడిగితే చెప్తానని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. వేసవి కాలంలో ఎన్ని టన్నుల ధ్యానం వచ్చిందో తనకు తెలియదన్నారు. పొంగులేటి పాత్రధారి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు తన సొంత డబ్బులు ఖర్చు పెట్టానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బును ఇప్పుడు సంపాధించుకోవాలి కదా? అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు తానొక్కడినే కమీషన్లు తీసుకుంటున్నట్టు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ భారతీ కాదు...భూ హారతి చేస్తామన్నారు. సమస్య ఏదైనా సెటిల్ మెంట్ లతోనే పరిష్కారమవుతుందని తెలిపారు. మాక్ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, తన్నీరు హారీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డితోపాటు పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,

# అందుబాటులోకి హైడ్రా అధికారిక పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా 24 గంటల అత్యవసర హెల్ప్‌లైన్ 1070 వివరాలను పొందుపరిచారు. చెట్లు కూలిపోవడం, అగ్ని ప్రమాదాలు, రహదారులపై నీరు నిలవడం, వరదలు, సహాయక చర్యలు, ఇతర విపత్తు పరిస్థితులపై పౌరులు ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వొచ్చు. **ఫైర్ ఎన్‌వోసీకి ఆన్‌లైన్ దరఖాస్తు** హైడ్రా పోర్టల్ ద్వారానే ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీలకు దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించారు. భవన యజమానులు, నిర్మాణదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతోపాటు తమ దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. అధికారులు శాఖ డ్యాష్‌బోర్డు ద్వారా దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకునే వీలుంది. భారీ వర్షాలు, వరదల సమయంలో నీరు నిలిచే అవకాశం ఉన్న కీలక ప్రాంతాల వివరాలను అందుబాటులో ఉంచారు. జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఏఎంసీ కమిషనరేట్ల పరిధిలోని వాటర్‌లాగింగ్, వరద ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్‌లను చూడొచ్చు. పోర్టల్ ద్వారా లైవ్ రైన్‌ఫాల్ మ్యాప్స్, రోజువారీ వర్షపాతం వివరాలు, వాతావరణ అంచనాలు, హైదరాబాద్ డాప్లర్ రాడార్ సమాచారం అందుబాటులో ఉంటుంది. **ఎఫ్‌టీఎల్, చెరువులు, బఫర్ జోన్ల వివరాలు** హైడ్రా వెబ్‌సైట్ నుంచి 'హెచ్ఎండీఏ లేక్స్ ప్రొటల్'ను నేరుగా సందర్శించి చెరువులకు సంబంధించిన ఫుల్‌ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) వివరాలను తెలుసుకోవచ్చు. చెరువులు, ఇతర జలాశయాల చుట్టూ అమల్లో ఉండే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిబంధనలపై పోర్టల్‌లో సమాచారం అందుబాటులో ఉంటుంది. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం, తాజా వివరాలు కూడా పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. హైడ్రా అధికారిక ప్రకటనలు, ప్రెస్ రిలీజ్‌లు, క్షేత్రస్థాయి కార్యకలాపాలు, ముఖ్యమైన ప్రజా సమాచారం కోసం ప్రత్యేకంగా 'న్యూస్, ఫ్లాస్ న్యూస్' విభాగాలను ఏర్పాటు చేశారు. దాంతోపాటు భూ భారతి పోర్టల్‌కు హైడ్రా వెబ్‌సైట్‌లో నేరుగా లింక్ అందుబాటులో ఉంది. భూమి కొనుగోలు, ఇతర లావాదేవీలు చేపట్టే ముందు సర్వే నంబర్ లేదా పట్టాదారు వివరాల ఆధారంగా అందుబాటులో ఉన్న భూ రికార్డులను పరిశీలించుకునే అవకాశం ఉంటుంది.

# దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారు. అర్హులైన వారికి దసరా నుంచి పింఛన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికేట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కవకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక గీత, చేనేత, ఫైలిరియా, డయాలసిస్ వర్గాలకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి ధృవీకరణ పత్రాలు పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ధ్రువీకరణ పత్రాల అవసరం లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే ఆ తర్వాత ధృవీకరణ సమయంలో పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడే పింఛన్లకు అర్హత సాధిస్తారు. అధికారులో క్షేత్రస్థాయిలో పర్యటించి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ఇతర ఆధారాలను పరిశీలించనున్నారు. అనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం 2.50 లక్షల పింఛన్లకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అంతమంది అర్హులను మాత్రమే ప్రస్తుతం ఎంపిక చేయనున్నారు. ప్రాధాన్యత వారీగా పూర్తి అర్హతలు ఉన్నవారిని ఎంపిక చేయనున్నారు. దసరా నుంచి కొత్త పింఛన్లను అందనుడటంతో అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తుది జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించాక పింఛన్లను పంపిణీ చేయనున్నారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12** ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరో ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చి ంచారు. ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు.

ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసే ందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్టు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూ పకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు. గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్య ంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# సిఎం రేవంత్‌రెడ్డి అవినీతిని బయటపెడతా...

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆరోపణలు చేశారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి పాపాల చిట్టాను కొడంగల్ వేదికగా బయటపెడతామని అన్నారు. 20న కొడంగల్‌లో పాం చజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నామని, అదే రోజు కొడంగల్ వేదికగానే ముఖ్యమంత్రి అవినీతిని ప్రజలు ముందు పెడతామని కవిత చెప్పారు. సిఎం కుటుంబ సభ్యులు, మిత్రమండలి, అవినీతి లో రాటుదేలిన మంత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి అసెంబ్లీలో తనకు కమీషన్లు ఎందు కంటూ కమల్ హాసన్ లెవల్‌లో ఏకపాత్రాభినయం చేస్తుంటే రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆర్‌టిఐ చట్టాన్ని దు ర్వినియోగం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించిన చరిత్రను ప్రజలు మర్చిపోరని శనివారం ఆమె వీడియో సందేశాన్ని విడుదల చేశారు. సిఎం రేవం త్‌రెడ్డి, హరీష్‌రావు కుమ్మక్కయారని ఆరోపించారు. సిద్దిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీశ్ రావు తన తండ్రి, కుటుంబ సభ్యుల పేరు మీదకు బదలాయించారని, దానిపై చర్యలు తీసుకునే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా..? అని సవాల్ విసిరారు. అటు ప్రజా సమ స్యలను చర్చించాల్సిన అసెంబ్లీని అధికార, ప్రతిపక్షాల గొడవలకు వేదిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# సుద్దాల అశోక్ తేజకు 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారం

**హైదరాబాద్ :సెప్టెంబర్ 12** రాష్ట్ర స్థాయి బుర్ర నర్సమ్మ–లింగారెడ్డి స్మారక 'తెలంగాణ తెలుగు తేజం' సాహిత్య పురస్కారం–2026కు ప్రముఖ కవి, సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పురస్కార కమిటీ ఛైర్మన్ డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి శుక్రవారం వెల్లడించారు. ఈ నెల 22న కరీంనగర్‌లో పురస్కార ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు భాషకు తెలంగాణ మట్టిబిడ్డలు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వీటితో పాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ హెచ్చరించింది. ప్రధానంగా దోమలు, కలుషిత నీరు, గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దోమతెరలు వాడటం, నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎవరికైనా ఫ్లూ లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు స్పష్టం చేశారు.

# హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి సంచలన ఆరోపణలు..



**హైదరాబాద్, సెప్టెంబర్ 12** హరీశ్‌రావు తన పరపతిని ఉపయోగించి వేల కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేశారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. సిద్ధిపేట జిల్లా వెలికట్టి గ్రామంలో హరీశ్‌రావు తన మామ హనుమంతరావు పేరిట 6 ఎకరాల 18 కుంటల అసైన్డ్ భూమిని కొనుగోలు చేశారని, రూ. 12 నుంచి 18 కోట్ల విలువ చేసే ఈ భూమిని 22–ఏ నుంచి తొలగించి పట్టా భూమిగా మార్చుకున్నారని ఆయన ఆరోపించారు. ఇదే భూమిలోనుంచి వెళ్లిన మిషన్ భగీరథ పైపులైన్‌లకు కూడా డబ్బులు తీసుకున్నారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక మెదక్ జిల్లాలోనూ భారీ భూ కుంభకోణం జరిగిందని మంత్రి ఆరోపించారు. సికింద్రాపూర్ పరిధిలో వక్ఫ్ బోర్డు క్లెయిమ్ చేసిన 569 ఎకరాల్లో, 2023 ఎన్నికల షెడ్యూల్‌కు కేవలం 5 రోజుల ముందు 372 ఎకరాలకు పైగా భూమికి ఆర్డీఓ ద్వారా ఓఆర్సీలు ఇప్పించి ఆ భూములను కాజేశారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ఈ అక్రమ భూముల ద్వారా వచ్చిన సొమ్మును ఎన్నికల్లో ఖర్చు చేశారని మంత్రి ఆరోపించారు. నర్సాపూర్ మండలంలోనూ 22–ఏ నిబంధనల నుంచి 112 ఎకరాల భూములను తొలగించి ఒకే కుటుంబానికి కట్టబెట్టారని, మెదక్ జిల్లాలో కాంగ్రెస్ గెలవకుండా కుట్ర పన్నారని పొంగులేటి తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# ఉద్యమం అందరిది గౌరవం అనేది బాధ్యత

**తెలంగాణ పేరుతో స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలకాలి**
**ఉద్యమకారుల గుర్తింపు ప్రయోజనం కాదు, నైతిక బాధ్యత**

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ ఉద్యమం ఒక వ్యక్తి వల్ల పుట్టలేదు. ఒక సంఘం వల్ల, ఒక పార్టీ వల్ల మాత్రమే సాధ్యం కాలేదు. దశాబ్దాల తరబడి సాగిన ప్రజా ఆకాంక్ష, అనేక తరాల పోరాటం, వేలాది కుటుంబాల త్యాగాలు, కోట్లాది తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఈ నేపథ్యంలో నేడు ఉద్యమకారుల గుర్తింపు అంశంపై జరుగుతున్న చర్చ ఆత్మపరిశీలనకు దారితీయాల్సిన అవసరం ఉంది.

**1969 నుంచి 2014 వరకు... ఎవరిదీ పోరాటం?**
1969 తొలిదశ ఉద్యమం నుంచి 2014 మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ కోసం సమాజంలోని ప్రతి వర్గం పోరాడింది. విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, మహిళలు, న్యాయవాదులు, మేధావులు, కళాకారులు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు... ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది ఏదో ఒక దశలో తెలంగాణ జెండా మోశారు.
ఒకరు రోడ్డుపైకి వచ్చారు, మరొకరు ఉద్యోగాన్ని త్యాగం చేశారు, ఇంకొకరు ఆర్థికంగా అండగా నిలిచారు, మరొక కుటుంబం తన బిడ్డను కోల్పోయింది. ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించిన ప్రతి తెలంగాణ బిడ్డ ఉద్యమ చరిత్రలో ఒక భాగమే. దీన్ని ఒక వ్యక్తికి, ఒక కుటుంబానికి, ఒక సంఘానికి పరిమితం చేయడం చరిత్రను కుదించడమే అవుతుంది. అదే సమయంలో కీలక నాయకత్వ పాత్ర పోషించిన వారిని తక్కువ చేయడం కూడా సరికాదు. చరిత్రలో అందరికీ స్థానం ఉండాలి, కానీ ఎవరికీ ఏకాధిపత్య హక్కు లేదు.

**కుటుంబమే ఉద్యమం చేస్తే... వ్యక్తి పాత్ర ఏమిటి?**
ఉద్యమంలో తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు కలిసి పాల్గొన్న కుటుంబాలు అనేకం ఉన్నాయి. వారిని ఉద్యమకారులు కాదని ఎవరూ అనలేరు. కానీ కేవలం కుటుంబ సభ్యుడు పాల్గొన్నాడనే కారణంతో ఆ కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ జీవితాంతం ప్రత్యేక హక్కులు కల్పించాలనే వాదన సహేతుకం కాదు. ఉద్యమ గౌరవం వారసత్వ ఆస్తి కాదు, అది ప్రజా చరిత్రలో సంపాదించుకున్న నైతిక గౌరవం.

**సంఘాల పేరుతో విభజన... లక్ష్యం ఏమిటి?**
నేడు ఉద్యమకారుల పేరుతో అనేక సంఘాలు పుట్టుకొస్తున్నాయి. సంఘాలు ఏర్పడటం తప్పు కాదు. కానీ ఆ సంఘాల లక్ష్యం ఏమిటి? అమరుల కుటుంబాలను పరామర్శిస్తున్నారా? నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలుస్తున్నారా? లేక ప్రభుత్వం నుంచి ప్రయోజనం పొందడానికి ఉద్యమకారుల పేరును ఒత్తిడి సాధనంగా వాడుతున్నారా? ప్రతి సంఘం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇల్లు, భూమి, పెన్షన్ వంటి ప్రయోజనాలు ఇవ్వాలంటే స్పష్టమైన ప్రమాణాలు, ధృవీకరణ వ్యవస్థ, ఆర్థిక సాధ్యత ఉండాలి. లేకపోతే ఉద్యమకారుల పేరుతోనే కొత్త వివాదాలు, విభజనలు పుడతాయి.

**"నాకేం వస్తుంది?" కాదు... "నా తెలంగాణకు ఏమవుతోంది?"**
నిజమైన ఉద్యమకారుడి గుర్తింపు ప్రయోజనం కాదు, బాధ్యత. తెలంగాణ ఎందుకు కావాలనుకున్నాం? రాష్ట్రం ఏర్పడ్డాక రైతు, యువత, విద్య, వైద్యం, దళిత, గిరిజన, బడుగు వర్గాల పరిస్థితి ఏమిటి? తెలంగాణ వనరులు ప్రజలకు అందుతున్నాయా? అని ప్రశ్నించే బాధ్యత కూడా ఉద్యమకారుడిదే. ఉద్యమకారుడి గౌరవం గుర్తింపు కార్డు కాదు, అది సామాజిక బాధ్యత.
"నాకేం వస్తుంది?" అనే ప్రశ్న మాత్రమే మిగిలి, "నా తెలంగాణకు ఏమి జరుగుతోంది?" అనే ప్రశ్న మరిచిపోతే ఉద్యమ స్ఫూర్తి దెబ్బతింటుంది. ప్రభుత్వాలు మారవచ్చు, కానీ తెలంగాణ ప్రయోజనం శాశ్వతం. ప్రతి ఒక్కరూ తమ ప్రాంతానికి హీరోయే. కానీ మొత్తం ఉద్యమం ఎవరి సొత్తు కాదు. కాబట్టి ఉద్యమకారులారా ఒక్కసారి ఆలోచించండి... నేను ఉద్యమ కారుల కోసం పనిచేస్తున్నానా? లేక ఉద్యమకారుల పేరుతో నా స్వార్థం కోసం పనిచేస్తున్నానా? ఇకపై "నాకేం వస్తుంది?" కంటే "నా తెలంగాణకు ఏమి జరుగుతోంది?" అనే ప్రశ్నను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన ఉద్యమకారుడి లక్షణం.



ప్రముఖ అనాలసిస్ట్
అబ్దుల్ అజీజ్
ములుగు జిల్లా
7382732645

# పెద్దపల్లిలో ఈ నెల 20న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

- ఎన్టీపీసీ జ్యోతినగర్‌గ్రౌనూ పాఠశాలలో నిర్వహణ
- అండర్-14, 16, 18, 20తో పాటు ఓపెన్ కేటగిరీల్లో పోటీలు
- వివరాలు వెల్లడించిన అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. గట్టయ్య

**రామగుండం,ఎన్టీపీసీ సెప్టెంబర్ 12 (పీపుల్స్. న్యూస్)**
జిల్లాలోని వర్ధమాన క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ నెల 20న 'జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు' నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గట్టయ్య తెలిపారు. ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని జెడ్‌పీహెచ్‌ఎస్ (గ్రౌనూ) పాఠశాల మైదానంలో ఉదయం 8 గంటల నుంచి ఈ పోటీలు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు.
అండర్-14, అండర్-16, అండర్-18, అండర్-20 విభాగాలతో పాటు పురుషులు, మహిళల ఓపెన్ కేటగిరీలో పలు క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయని స్పష్టం చేశారు.



PEDDAPALLY DISTRICT ATHLETICS ASSOCIATION
(Office: 4-5-73, Subhashnagar, Peddapally -505 172-(TS).
President: KOLIPAKA SRINIVAS | Treasurer: MD.JAVEED | General Secretary: K. GATTAIAH Cell: 9652636554.

Date: 12-09-2026

పత్రికా ప్రకటన
ఈ నెల 20 న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీన NPTC జ్యోతినగర్, ZPHS పాఠశాలలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లుగా పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొమ్ము గట్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు.
పోటీలు U-14, U-16, U-18, U-20 సంవత్సరముల బాల బాలికలకు మరియు పురుషులకు & మహిళలకు వివిధ అంశాలలో ఎంపికలు నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన అథ్లెట్స్‌ను వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడును. ఆసక్తి గల క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని ఉదయం 8:00 గం॥లకు NPTC జ్యోతినగర్, ZPHS పాఠశాలలోని క్రీడా ప్రాంగణంలో హాజరు కాగలరు. పూర్తి వివరాల కోసం PET ఎ. అజయ్, సెల్ నెం. 9959524375 ను సంప్రదించగలరు.

పోటీల వివరాలు

| Sl.No. | Age Group | Events |
|---|---|---|
| 1. | 14 Yrs Boys & Girls | Triathlon - A: 60m, Long Jump, High Jump<br>Triathlon - B: 60m, Long Jump, Shotput (1Kg Back Throw)<br>Triathlon - C: 60m, Long Jump, 600 Mtrs, |
| 3. | 16 Yrs Boys & Girls | 60 M, 600 M, Long Jump, Shotput |
| 4. | 18 Yrs Boys & Girls | 100 M, 200 M, 400 M, 1000 M Long Jump, Shotput. |
| 5. | 20 Yrs Boys & Girls | 100 M, 200 M, 400 M, 800 M, 1500 M, 3Km, 5Km, Long Jump, Shotput. |
| 6. | Men & Women | 100 Mts, 200Mts, 400Mts, 800Mts, 1500Mts Long Jump, Shotput. |

వయస్సు నిబంధనలు :
Boys & Girls under 14 yrs born between 28-10-2012 to 27-10-2014
Boys & Girls under 16 yrs born between 28-10-2010 to 27-10-2012
Boys & Girls under 18 yrs born between 28-10-2008 to 27-10-2010
Boys & Girls under 20 yrs born between 28-10-2006 to 27-10-2008
Men & Women Above 20 Yrs as on 27-09-2026.

నోట్: 1) పోటీలలో పాల్గొనే అథ్లెట్స్ ఎంట్రీ ఫీజు రూ. 100/-లు చెల్లించాలి.
2) అథ్లెట్ తప్పనిసరిగా గూగుల్ ఎంట్రీ ఫాంలో తమ పేరు తేది: 18-09-2026 వరకు నమోదు చేసుకోగలరు. లేని యెడల పోటీలో పాల్గొనడానికి అనర్హులు.

(కె. గట్టయ్య)
ప్రధాన కార్యదర్శి

**పోటీల వివరాలు:**
- అండర్-14: 60 మీటర్లు, 600 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్.
- అండర్-16: 60 మీ., 600 మీ. పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్.
- అండర్-18: 100 మీ., 200 మీ., 400 మీ., 1000 మీ. పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్.
- అండర్-20: 100, 200, 400, 800, 1500 మీటర్లు, 3 కి.మీ., 5 కి.మీ. పరుగుతో పాటు లాంగ్‌జంప్, షాట్‌పుట్.
- పురుషులు ఒ మహిళలు: 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్ పోటీలు ఉంటాయి.

అండర్-14: 28-10-2012 నుండి 27-10-2014 మధ్య జన్మించి ఉండాలి. అండర్-16: 28-10-2010 నుండి 27-10-2012 మధ్య జన్మించి ఉండాలి. అండర్-18: 28-10-2008 నుండి 27-10-2010 మధ్య జన్మించి ఉండాలి. అండర్-20: 28-10-2006 నుండి 27-10-2008 మధ్య జన్మించి ఉండాలి. ఓపెన్ కేటగిరీ: 27-09-2026 నాటికి 20 సంవత్సరాలు పూర్తయి ఉండాలన్నారు. నమోదుకు చివరి తేదీ 18: పోటీల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న క్రీడాకారులు ప్రవేశ రుసుముగా రూ.100 చెల్లించి, ఈ నెల 18వ తేదీ నాటికి తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఇతర వివరాల కోసం రాజు ఎ. అజయ్ (ఫోన్: 9959524375) ను సంప్రదించాలని సూచించారు.

# నూతన సి ఐ చిట్యాల వై సతీష్ ని టేకుమట్ల ఎస్ఐ జి. అమూల్య ని మర్యాదపూర్వకంగా కలిసిన టేకుమట్ల ఎంఆర్ పిఎస్ , ఎంఎస్ పి జిల్లా నాయకులు మండల నాయకులు





**టేకుమట్ల ప్రతినిధి సెప్టెంబర్ 12( పీపుల్స్ న్యూస్)**
టేకుమట్ల ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జ్ రేణికుంట్ల సంపత్ మాదిగ ఆధ్వర్యంలో నూతన సిఐ ని టేకుమట్ల ఎస్ ఐ, జి అమూల్య కి కలిసి నూతనంగా ఏర్పడిన ఎం ఆర్ పి ఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఎం ఎస్ పి టేకుమట్ల మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ ను మండల కమిటీలను పరిచయ కార్యక్రమం చేయడం జరిగింది. తదనంతరం నూతనంగా వచ్చిన సిఐ వై సతీష్ కి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాం రాంచందర్ మాదిగకన్నూరి సారయ్య మాదిగ అక్కల రాజయ్య మాదిగ, ఎం ఎస్ పి మండల గౌరవ అధ్యక్షులు అంబాల సారయ్య మాదిగ, ఎం ఎస్ పి అధికార ప్రతినిధి అక్కల బద్రయ్య మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మండల అధికార ప్రతినిధి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్- మండల కోశాధికారి మచ్చ పైడి మాదిగ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకుడు మొయినోద్దీన్‌కు తలసాని పరామర్శ

**ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. వైద్యుల సూచనలు పాటించాలని సూచన**



**సనత్ నగర్, సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)** రాంగోపాల్‌పేట డివిజన్ హైదర్‌బస్తీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మొయినోద్దీన్‌ను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల మొయినోద్దీన్‌కు గుండె చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు జనార్ధన్, నాయకులు అభిషేక్, విఠల్, సత్యనారాయణ, చందు, బేగ్, రాములు, నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన ఎంసిహెచ్ ఆర్ డి లో శిక్షణ పొందుతున్న గ్రూప్ 2 అధికారులు





(రామప్పములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12( పీపుల్స్ న్యూస్)






మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న గ్రూప్ 2 అధికారులు భారత్ దర్శన్ లో భాగంగా రామప్ప దేవాలయంను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, ఎంసిహెచ్‌ఆర్డి అధికారులు,, టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాధాపూర్‌లో బైక్‌ను ఢీకొన్న కారు

**భార్యాభర్తలకు గాయాలు.. కేసు నమోదు, దర్యాప్తు కొనసాగింపు**

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)**
మాధాపూర్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో బొమ్మి రెడ్డి రాజశేఖర్‌రెడ్డి (44), తన భార్య వసుంధరతో కలిసి రాయదుర్గం నుంచి మాధాపూర్ వైపు రాయల్ ఎన్‌ఫీల్డ్ 350 ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. గోదావరి కట్స్ ఫ్రీ లెఫ్ట్ సమీపానికి చేరుకున్న సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన టాటా ఇండిగో కారు వారి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో రాజశేఖర్‌రెడ్డికి ఎడమ భుజం, ఎడమ మోచేయి, ఎడమ కాలిపై తీవ్ర గాయాలు కాగా, ఆయన భార్య వసుంధరకు కుడి చెవి సమీపంలో, ఎడమ కాలిపై గాయాలయ్యాయి. ప్రమాదంలో ద్విచక్రవాహనం, మొబైల్ ఫోన్‌తో పాటు ముందుగా వెళ్తున్న మరో కారు కూడా దెబ్బతిన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై సెప్టెంబర్ 9న కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, బాధ్యులపై తదుపరి చర్యలకు సంబంధించి విచారణ చేపడుతున్నారు.

# జీవో 97 రద్దు చేయాలి

- సవరణలు కాదు.. పూర్తిగా రద్దు చేయాలి
- 18న ఇందిరాపార్క్ వద్ద ధర్నాను విజయవంతం చేయండి: ఎరవెల్లి జగన్




**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యాసంస్థలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చేలా జారీ చేసిన జీవో 97ను పూర్తిగా రద్దు చేయాలని సేవ్ పాలిటెక్నిక్స్ మూమెంట్ కన్వీనర్, పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ డిమాండ్ చేశారు. జీవోకు సవరణలు చేయడం కాకుండా పూర్తిగా రద్దు చేయాలని కోరారు. గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు చేయాలని కోరుతూ ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యాసంస్థలను రాష్ట్ర సాంకేతిక విద్యా బోర్డు పరిధి నుంచి తొలగించి, లేబర్ డిపార్ట్‌మెంట్, పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్యంతో నడిచే స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడంపై విద్యార్థులు, అధ్యాపకుల్లో ఆందోళన నెలకొందన్నారు.పాలిటెక్నిక్ విద్యలో మార్పులు అవసరమైతే ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవస్థలోనే కరిక్యులమ్‌ను మార్చవచ్చని జగన్ పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యాసంస్థలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల వాటి ఆస్తులు, భూముల పరిరక్షణపై ఆందోళనలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రైవేటీకరణ తర్వాత పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్‌లో ప్రవేశ అవకాశాలపై స్పష్టమైన హామీ లేదని తెలిపారు.

### విద్యార్థులు, అధ్యాపకులతో చర్చించాలి

ఈ అంశంపై ఏర్పాటు చేసిన కేశవరావు కమిటీ ఇప్పటివరకు విద్యార్థులు, అధ్యాపకులు, విద్యా పరిరక్షణ సంస్థల అభిప్రాయాలను తీసుకోకపోవడం ఆందోళనకరమని జగన్ అన్నారు. విజయవంతంగా కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను సాంకేతిక విద్యా పరిధి నుంచి తొలగించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.ఆందోళన చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తలతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల వద్ద పోలీసు బలగాలను, పోలీసు వాహనాలను మోహరించకుండా ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలు జరిపే వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### 18న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

జీవో 97 రద్దు, పాలిటెక్నిక్ విద్యా పరిరక్షణ డిమాండ్లతో ఈ నెల 18న ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఎరవెల్లి జగన్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### ప్రధాన డిమాండ్లు:

1. జీవో 97ను పూర్తిగా రద్దు చేయాలి.
2. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ)ను కొనసాగించాలి.

ఈ కార్యక్రమంలో ఆజాద్ (ఓయూ), పి. మహేష్ (పీడీఎస్‌యూ), శ్రావణ్ (డీఎస్‌ఏ), ధీరజ్ (మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్), ప్రొ. కె. లక్ష్మీనారాయణ, వై. అశోక్‌కుమార్, కె. రవిచందర్ (విద్యా పరిరక్షణ కమిటీ), శుభప్రదీప్ (సీజేపీ) తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ



**హత్నూర ( నర్సాపూర్) సెప్టెంబర్12 :** శనివారం నస్థిపూర్ గ్రామ పంచాయతీ వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా తల్లి పిల్లలకు నూతన వస్త్రాలు,చిన్నారుల పేర్లమీద సుకన్య యోజన పథకం కింద 1000 రూపాయలు బ్యాంకు ఖాతాలో జమచేయడం అరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని,అప్పుడే మహిళలకు సరైన గౌరవం పెరుగుతుందన్నారు.సకాలంలో పెళ్లిళ్లు జరిగితే అందరికీ అమ్మాయిలు దొరుకుతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వప్న,కార్యదర్శి సుజాత,కోశాధికారి అక్షయ,గ్రూప్ లీడర్లు,గ్రూప్ సభ్యులు,చిన్నారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా మునిసిపల్ సిబ్బంది తక్షణ చర్యలు**







**కూకట్పల్లి, సెప్టెంబర్12** కూకట్‌పల్లి: వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని భక్తులకు, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కూకట్‌పల్లిలోని రంగధాముని లేక్ ( ఐడియల్ లేక్) వద్ద మునిసిపల్ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టారు.నిమజ్జనం కోసం చెరువు వైపు వెళ్లే రహదారులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, రోడ్లపై ఏర్పడిన గుంతలను గుర్తించి వాటిని తక్షణమే పూడ్చే పనులను చేపట్టారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, వాహనాలు తరలివచ్చే అవకాశం ఉండటంతో రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.చెరువు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేసి, భక్తులు సురక్షితంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అదే విధంగా వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రహదారులపై ఉన్న గుంతలను మూసివేస్తూ మునిసిపల్ సిబ్బంది నిరంతరం పనులు కొనసాగిస్తున్నారు.వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మునిసిపల్ సిబ్బంది తీసుకుంటున్న తక్షణ చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలి

## తలసాని శ్రీనివాస్ యాదవ్







**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)** వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయం వద్ద మట్టి గణపతి విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్రమాదకర రంగులతో తయారు చేసిన విగ్రహాలను పూజించి నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యంతో పాటు పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించినవారవుతారని తెలిపారు.మట్టి గణపతి విగ్రహాల వినియోగంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కవాడిగూడ డీసీ పుష్పలత, బన్సీలాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు నామన సంతోష్‌కుమార్, కొండాపురం మహేష్ యాదవ్, మహేందర్ గౌడ్, వెంకటరమణ, లక్ష్మీపతి, గులాబ్‌సింగ్, అభిషేక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రూ.3.32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కూకట్పల్లి, సెప్టెంబర్ 12** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందింది. కూకట్పల్లి శ్రీ హేమదుర్గ భవన్‌లోని బండి రమేష్ కార్యాలయాన్ని సంప్రదించిన లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.లబ్ధిదారుల విజ్ఞప్తిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా బండి రమేష్ చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, బండి రమేష్ కృషి ఫలితంగా మొత్తం రూ.3,32,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి.శనివారం శ్రీ హేమదుర్గ భవన్‌లోని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారుల్లో పొట్టేటి గౌతమి, కేర్ ఆఫ్ పొట్టేటి రవీందర్‌కు రూ.60,000, గౌసియా బేగం, డాటర్ ఆఫ్ మొహమ్మద్ దస్తగిరికి రూ.50,000, తమ్మిరి కృష్ణవేణి, కేర్ ఆఫ్ రామాచారికి రూ.60,000, దేవుళ్ల నీలం రాజు, సన్నాఫ్ దేవుళ్ల ప్రకాష్‌కు రూ.60,000, కడిపప్పుల్ ఫ్రాన్సిస్, సన్నాఫ్ వెంకట రత్నంకు రూ.42,500, మండల చంద్రకళ, కేర్ ఆఫ్ రామిరెడ్డికి రూ.60,000 చొప్పున చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన బండి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగార్జున, శివ చౌదరి, నలినీకాంత్, వరుణ్, జహంగీర్, సజ్జన్, సంధ్య, జోజమ్మ, కల్పన, రజిని, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు పటిష్ఠ భద్రతా చర్యలు

- 15 వేలకుపైగా విగ్రహాల ఏర్పాటు.. 5,749 మందికి పైగా పోలీస్ సిబ్బంది విధుల్లో
- 5 వేల సీసీ కెమెరాలతో నిఘా.. ఏఐ డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ: మల్కాజిగిరి కమిషనర్ సుమతి









**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ భారీగా పోలీసు బలగాలను మోహరించనున్నట్లు మల్కాజిగిరి కమిషనర్ సుమతి తెలిపారు.ఈ ఏడాది కమిషనరేట్ పరిధిలో 15 వేలకుపైగా గణేష్ విగ్రహాలు ఏర్పాటు అవుతాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విగ్రహాల సంఖ్య సుమారు 10 శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. విగ్రహాలు, మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో సమాచారం అందించాలని సూచించారు.ఉత్సవాల భద్రత కోసం 5,749 మందికి పైగా పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారని, ఇందులో 15 డీసీపీలు, 10 మంది అదనపు డీసీపీలు, 20 మంది ఏసీపీలు, 120 మంది ఇన్‌స్పెక్టర్లు, 310 మంది ఎస్ఐలు తదితర సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఇతర జిల్లాలు, టీజీఎస్పీ నుంచి అదనపు బలగాలను కూడా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.

### 5 వేల సీసీ కెమెరాలతో నిఘా

ముఖ్యమైన ప్రాంతాల్లో 5 వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు కమిషనర్ తెలిపారు. గణేష్ మండపాల వద్ద కనీసం 10 అడుగుల ఎత్తులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

### ఏఐ డ్రోన్లతో పర్యవేక్షణ

టీజీ క్వెస్ట్ ఆధారిత ఏఐ డ్రోన్ సాంకేతికతను ఉపయోగించి నిమజ్జన ప్రాంతాలు, రద్దీ ప్రాంతాలు, ట్రాఫిక్ మార్గాలు, సున్నిత ప్రాంతాలపై నిఘా కొనసాగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని చెప్పారు.

### 27 నిమజ్జన ప్రాంతాలు

గణేష్ నిమజ్జనం కోసం 27 ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. చెరువులు, బేబీ పాండ్లు, తవ్విన గుంతలు, తాత్కాలిక ట్యాంకుల వద్ద అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలను సులభతరం చేసేందుకు 1,200 మంది ట్రాఫిక్ సిబ్బందిని ప్రత్యేకంగా విధుల్లో నియమించనున్నట్లు తెలిపారు.గణేష్ మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు, శబ్ద కాలుష్యం, నిమజ్జన సమయంలో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సుమతి సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు.“మన గణేష్ -- మన భద్రత” అనే సందేశంతో ప్రజలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, పోలీస్ శాఖ సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కమిషనర్ సుమతి పిలుపునిచ్చారు.

# 13 ఏళ్లుగా కనిపించని తల్లి కోసం కొడుకు వెతుకులాట

**తల్లి ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించిన కుమారుడు**



**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)** 13 ఏళ్లుగా కనిపించకుండా పోయిన తన తల్లి ఆచూకీ కోసం కుమారుడు పోలీసులను ఆశ్రయించాడు. తన తల్లి ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు వివరాల ప్రకారం.. సురారం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మమత (38) అనే మహిళ 13 ఏళ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పటి నుంచి ఆమె కోసం పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం ఆమె వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉంటుందని, ఆమెను గుర్తించేందుకు గుండ్రటి ముఖం, ఆకుపచ్చ చీర ధరించి ఉంటుందని ఫిర్యాదులో వివరించారు.ఈ ఘటనపై సురారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మహిళ ఆచూకీ కోసం పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేపట్టారు.

ఆదివారం, సెప్టెంబర్ 13, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

## 1980ల ఫ్యాషన్ ట్రెండ్‌పై జాగ్రత్తగా ఉండండి: ఎస్సై ఎస్.కె జుబేర్




**ముధోల్ (తానూర్), సెప్టెంబర్ 12:** సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న 1980ల నాటి ఫ్యాషన్ ట్రెండ్‌పై తానూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జూబేర్ సూచించారు.
ఈ ట్రెండ్ పేరుతో వ్యక్తిగత ఫొటోలను అనుమతి లేకుండా వెబ్‌సైట్లు, యాప్‌లలో షేర్ చేయవద్దని హెచ్చరించారు. ఫొటోలు షేర్ చేయడం వల్ల వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఫొటోలు, లింకుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానం కలిగితే పోలీసులను సంప్రదించాలని ఎస్సై సూచించారు.

## రామప్ప దేవాలయం ను సందర్శించిన పురావస్తు శాఖ అధికారులు





**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను శనివారం కన్సర్వేషన్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, సూపరెండెంట్ నిఖిల్ దాస్ సందర్శించారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఆలయ కారయనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ వారిని శాలువాలతో సన్మానించి, ప్రసాదాలను అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరిం చారు. ఈ సందర్బంగా వారు ఇటీవల పునరుద్దరణ చేసిన సోమసూత్రం, ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలి ంచారు. వారి వెంట డీఈ కృష్ణ చైతన్య, సీఏ లు మల్లేష్ అజిత్, వంశీ కృష్ణ, కో ఆర్డినేటర్ కుమారస్వామి , టూరిస్ట్ పోలిసులు దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## మహాదేవ్ శక్తి సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సేవా శిబిరం



**ముధోల్ (తానూర్), సెప్టెంబర్ 12 :**
ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా మహాదేవ్ శక్తి సంస్థాన్ ఆధ్వర్యంలో తానూర్ మండలంలోని కోలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య సేవా శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య బృందం రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించింది. డాక్టర్ సంధ్యారాణితో పాటు వైద్య సిబ్బంది అనిత, నరేష్ తదితరులు పాల్గొని శిబిరానికి వచ్చిన వందలాది మంది రోగులకు వివిధ రకాల ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. రోగుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి తగిన వైద్య సూచనలు, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు మహాదేవ్ శక్తి సంస్థాన్ చేసిన ఈ ప్రయత్నాన్ని, డాక్టర్ సంధ్యారాణి మరియు వైద్య సిబ్బంది సేవలను స్థానిక ప్రజలు, ప్రముఖులు ఘనంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా శిబిరాల నిర్వహణ ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు.

## అపరమేధావి డా. దివ్యమూర్తికి హైదరాబాదులో విద్యాభూషణ్ పురస్కారం.






**ఖమ్మం/సెప్టెంబర్12/(పీపుల్స్ న్యూస్)**
అపరమేధావి డాక్టర్ దివ్యమూర్తికి విద్యాభూషణ్ పురస్కారం వరించింది. విశాఖపట్నం కు చెందిన అబ్దుల్ కలాం మెమోరియల్ ఆర్గనైజేషన్ వారు దివ్యమూర్తి యొక్క ప్రతిభను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవార్డును దివ్యమూర్తి హైదరాబాదులోని నారాయణగూడలో శనివారం నాడు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. తదనంతరం దివ్యమూర్తిని శాలువాతో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం మరియు సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 82 అవార్డులు వచ్చాయని, 146 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లినరసింహ రాములు, గద్దె వెంకటరామయ్య, పాల్గొన్నారు.

## అండర్‌పాస్ నిర్మించాల్సిందే

### ఎన్‌హెచ్--563పై రైతుల ధర్నా.. నినాదాలు



**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 12:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడమ గ్రామం వద్ద ఎన్‌హెచ్--563 రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో గ్రామానికి అండర్‌పాస్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ రైతులు, గ్రామస్తులు శనివారం ఎన్‌హెచ్--563 రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ డిమాండ్‌ను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎన్‌హెచ్--563 రోడ్డు నిర్మాణం కారణంగా గ్రామం నుంచి రైతులు తమ వ్యవసాయ భూములు, బావులు, పశువుల వద్దకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు దాటి వెళ్లాల్సిన పరిస్థితిలో రెండు నుంచి మూడు కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామ సమీపంలో తప్పనిసరిగా అండర్‌పాస్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సొసైటీ బ్యాంకు మాజీ అధ్యక్షులు శీపతి రవీంద్రగౌడ్ తో పాటు పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. "అండర్‌పాస్ మంజూరు చేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం" అని వారు హెచ్చరించారు. సమాచారం అందుకున్న ఎల్కతుర్తి సీఐ శ్రీను ఆధ్వర్యంలో ఎల్కతుర్తి ఎస్ఐ నర్సింహారావుతో పాటు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. సుమారు రెండు గంటల పాటు ధర్నా కొనసాగడంతో ఎన్‌హెచ్--563పై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గ్రామ రైతుల సమస్యను అధికారులు, ఎన్‌హెచ్ అధికారులు పరిశీలించి, గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా అండర్‌పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు

## మట్టి గణేష్‌ను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- భక్తితో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి**
**- మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలి: కే. శ్రవణ్ కుమార్**



**హైదరాబాద్ : సెప్టెంబర్ 12 (పీపుల్స్ న్యూస్)**
వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పీపుల్స్ న్యూస్ పేపర్, ప్రజా వీక్షణం తెలుగు దినపత్రిక చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ కే. శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కే. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. "మట్టి గణేష్‌ను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. వినాయకుడి పూజకు మట్టి విగ్రహాలను ఉపయోగించడం మన సంప్రదాయానికి అనుగుణంగా ఉండటమే కాకుండా ప్రకృతి పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారయ్యే విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల జలవనరుల్లో కాలుష్యం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, సరస్సులు, ఇతర నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పండుగల పేరుతో పర్యావరణానికి నష్టం కలగకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**భక్తితో పాటు బాధ్యత కూడా.**
గణేష్ ఉత్సవాలు ప్రజలలో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందించే పండుగ అని కే. శ్రవణ్ కుమార్ అన్నారు. అయితే ఉత్సవాల నిర్వహణలో శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు పర్యావరణహిత అలంకరణలు, మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. ప్రత్యేకంగా యువత పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని, మట్టి గణేష్ విగ్రహాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం మట్టి గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేలా ప్రోత్సహిస్తే పర్యావరణ పరిరక్షణకు మంచి సందేశం వెళ్తుందని అన్నారు.

**భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడాలి.**
ప్రకృతి మనకు అందించిన నీరు, గాలి, నేలను రక్షించడం మనందరి సామాజిక బాధ్యత అని కే. శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. నేటి పండుగ వేడుకల కారణంగా భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "వినాయకుడిని మట్టితో తయారు చేసి పూజించడం ద్వారా భక్తిని ప్రకృతితో అనుసంధానం చేద్దాం. మట్టి గణేష్‌ను పూజిద్దాం.. చెరువులను కాపాడుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితిని పర్యావరణహిత గణేష్ ఉత్సవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని కే. శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఒకరోజు పొడిగింపు..

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వం మరో రోజుకు పొడిగించింది. ఇవాళ (శనివారం) సభా కార్యక్రమాల అనంతరం అసెంబ్లీని ఈనెల 16వ తేదీకి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదా వేశారు. ఆ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22-ఏపై సభలో మాట్లాడనున్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వనున్న నేపథ్యంలో చర్చకు ప్రాధాన్యం సంతరించుకుంది.
ఇదిలా ఉండగా.. ఎల్‌నినో ప్రభావంపైనా ఆ రోజు అసెంబ్లీలో లఘు చర్చ జరగనుంది. ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, వ్యవసాయ రంగంపై పడే ప్రభావం తదితర అంశాలపై సభ్యులు చర్చించనున్నారు. కాగా, నేటి సమావేశాల్లో 22-ఏ అంశంపై చర్చ జరిగింది. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుదీర్ఘ వివరణ ఇచ్చారు. మరోవైపు, ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ కారణంగానే సభా సమావేశాలను మరో రోజు పొడిగించినట్లు తెలుస్తోంది.



హైదరాబాద్
పీపుల్స్ న్యూస్ దినపత్రిక
ఆదివారం, సెప్టెంబర్ 13, 2026



# సంపాదకీయం



## తీర ప్రాంత నగరాలకు తీరని ముప్పు

భూతాపం పెరుగుతున్న కొద్దీ హిమనదాలు, మంచుపలకలు కరగడం, సముద్ర మట్టాలు పెరుగుతుండడం జరుగుతోంది. దీంతో తీరప్రాంతంలో తక్కువ ఎత్తులో ఉన్న నగరాలు, నదీ డెల్టాలకు ప్రమాదం పొంచి ఉంటోంది. భారత్‌లో ఆ జాబితాలో ముంబై, కోల్‌కతా నగరాలు చోటుచేసుకున్నాయి. సముద్రమట్టం వేగంగా పెరుగుతున్నందున భారత దేశంలోని తీరప్రాంత నగరాలకు, భవిష్యత్తులో వరదలు, మౌలిక సదుపాయాలకు తీరని నష్టం, ప్రజల జీవనోపాధి సమస్యలు వంటి ప్రమాదాలను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ప్రపంచంలో ప్రస్తుతం దాదాపు 770 మిలియన్ల మంది ప్రజలు అధిక ఆటుపోట్ల రేఖకు 5 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న తీరప్రాంతాల్లో నివసిస్తున్నారు. అంటే ప్రపంచ జనాభాలో ప్రతి పదిమందిలో ఒకరు సముద్ర మట్టం పెరుగుదలకు అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో జీవిస్తున్నారు.2050 నాటికి 120 కోట్ల మంది ప్రజలు తమ నివాస ప్రాంతాల నుంచి తరలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తోంది. పసిఫిక్ ద్వీపాల్లోని కొన్ని సముదాయాలు ఇప్పటికే తమ భూభాగం క్రమంగా కోల్పోతుండడంతో పునరావాస ప్రక్రియలను ప్రారంభించాయి. ఆర్థికంగా నష్టాన్ని పరిశీలిస్తే తీర ప్రాంత మౌలిక సదుపాయాలకు ఇప్పటికే 1.8 ట్రిలియన్ డాలర్లకుపైగా నష్టం జరుగుతోంది. అనుసరణ చర్యలు తగినంతగా లేకుంటే ఈ శతాబ్దం చివరినాటికి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 1.2 ట్రిలియన్ నుంచి 4 ట్రిలియన్ డాలర్ల వరకు నష్టం సంభవించే అవకాశం ఉంది. ఇటు ప్రపంచంలోని ఇతర తీరప్రాంతాల్లో జరుగుతున్న పరిణామాలు కూడా రాబోయే ప్రమాదానికి సంకేతాలుగా కనిపిస్తున్నాయి. జర్మనీ తీర రేఖలో దాదాపు 70 శాతం సముద్రపు కోతను ఎదుర్కొంటోంది. ఫ్రెంచి రివియెరా లోని చిన్న ఇసుక తీరాలు, 19వ శతాబ్దం చివరి నుంచి దాదాపు 50 శాతం తమ విస్తీర్ణాన్ని కోల్పోయాయి. కరీబియన్ ప్రాంతంలో 2050 నాటికి దాదాపు 40% బీచ్‌లు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్యసమితి 18 చర్యలను సూచించింది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను వేగంగా తగ్గించడం, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయడం, వాతావరణ అనుసరణకు నిధులు పెంచడం, శాస్త్రీయ సమాచారాన్ని మెరుగుపర్చడం, ప్రమాదంలో ఉన్న ప్రజలకు రక్షణ కల్పించడం తదితర చర్యలు ఇందులో ఉన్నాయి. ఐక్యరాజ్య సమితి ఇటీవల విడుదల చేసిన నివేదికలో 20142023 మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా సముద్ర మట్టం సంవత్సరానికి సగటున 4.7 మి.మీ వంతున పెరిగింది. 2024లో అయితే ఇది రికార్డు స్థాయిలో 5.9 మి.మీ పెరిగింది. కనీసం 50 సెం.మీ సముద్ర మట్టం పెరుగుదల ఇప్పటికే తప్పనిసరిగా సంభవించే పరిస్థితిలో ఉంది. దీని ప్రభావం భవనాలు, రోడ్లు, నౌకాశ్రయాలు వంటి భౌతిక మౌలిక సదుపాయాల నష్టంతో మాత్రమే పరిమితం కాదు.ప్రజల జీవనోపాధి, ఆర్థిక వ్యవస్థ, తీరప్రాంతాల ప్రజల భద్రత వంటి అనేక అంశాలపై తీవ్రమైన ప్రభావం పడవచ్చు. అందువల్ల దాని ప్రభావాలను ఎదుర్కొనేందుకు మనం ముందుగానే చర్యలు తీసుకోవడం తప్పనిసరి. ముంబై, కోల్‌కతా, ఢాకా నగరాల్లో 1.4 కోట్లకుపైగా ప్రజలు శాశ్వతంగా నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉందని, వారు తమ ప్రాణాలను, ఇళ్లను, జీవనోపాధిని కోల్పోతారని ఐక్యరాజ్యసమితి అంచనా వేస్తోంది. దక్షిణాసియాలో ప్రమాదానికి గురికానున్న నగరాలకు, మయామి, న్యూయార్క్ వంటి సంపన్న తీర నగరాలకు మధ్య ముఖ్యమైన తేడా ఉంది. మయామి, న్యూయార్క్ వంటి సంపన్న నగరాల్లో భవనాలు, రవాణా వ్యవస్థలు, ఆస్తులు ధ్వంసం కావడం లేదా వాటి విలువ తగ్గిపోవడం జరుగుతుంది.అయితే ముంబై, కోల్‌కతా వంటి నగరాల్లో ప్రజలు తమ ఇళ్లు, ఉద్యోగాలు, జీవనోపాధిని కోల్పోయి వేరే ప్రాంతాలకు తరలిపోయే పరిస్థితి ఏర్పడవచ్చు. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాతావరణ మార్పుల వల్ల కలిగే ప్రభావాలను ఎదుర్కోడానికి ప్రతి సంవత్సరం 310 బిలియన్ డాలర్ల నుంచి 365 బిలియన్ డాలర్ల వరకు నిధులు అవసరం. భారతదేశం తన సొంత పెట్టుబడులతోపాటు బహు పాక్షిక సంస్థల నుంచి వచ్చే నిధులు, రాయితీతోకూడిన రుణాలును కూడా ఉపయోగించుకోక తప్పదు. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులను గతంలో వచ్చిన వరదల ఆధారంగా మాత్రమే కాకుండా, భవిష్యత్తులో సముద్ర మట్టం ఎంత పెరుగుతుంది? భూమి ఎంతమేరకు కుంగిపోతుంది? అనే కోణంలో దీర్ఘకాలిక అంచనాలను పరిగణనలోకి తీసుకోవాలి. వరదలు, సముద్ర మట్టం పెరగడం వంటి విపత్తులు వచ్చిన తరువాత భారీగా డబ్బుఖర్చు చేయడం కన్నా అవి రాకముందే రక్షణ చర్యలు చేపట్టడం అవసరం. మాస్టర్ ప్లానుల్లో కొత్త నిర్మాణాలకు అనుకూలం కాని ప్రాంతాలను స్పష్టంగా గుర్తించాలి. అలాగే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రత్యామ్నాయ మార్గాలను, అత్యవసర పరిస్థితుల్లో కీలకమైన మౌలిక సదుపాయాలను రక్షించాలి. వాతావరణ మార్పులకు తట్టుకునే సామర్థం ఉన్న గృహాల కోసం భూమిని ముందుగానే కేటాయించాలి. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలను ప్రమాదకర ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించే ప్రణాళికలను సిద్ధం చేయాలి. ముందస్తు హెచ్చరికల వ్యవస్థలను, స్థానికంగా సముద్ర మట్టం పెరుగుదలను పర్యవేక్షించే వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలి. ముందుగానే సరైన ప్రణాళికలు రూపొందించడం, ప్రమాదకర ప్రాంతాల్లో నిర్మాణాలను నియంత్రించడం, ప్రజలకు సురక్షితమైన గృహాలను నిర్మించడం, ఇవన్నీ చేస్తే భవిష్యత్తులో జరిగే నష్టాన్ని చాలావరకు తగ్గించవచ్చు.



# క్లిష్ట దశలో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి

ఆర్ఎస్ఎస్ తన ఒరిజినల్ తరహాలో తమ లక్ష్యాల కోసం సాంస్కృతిక, సామాజిక రంగాల కృషికి పరిమితమై ఉంటే పురోగమనం కూడా పరిమితంగానే ఉండేది. కాని రాజ్యాధికారాన్ని జనసంఘ, బిజెపి రూపాలలో ఉపయోగించుకున్నందు వల్ల మాత్రమే అందుకు వేగం వచ్చింది. అనగా, అధికారం అనే వాహనంపై, అది సజావుగా పనిచేయటంపై, దాని వేగంపై ఆర్ఎస్ఎస్ లక్ష్యాల పురోగమన వేగం కూడా ఆధారపడిఉన్న మాట. బిజెపి ఎన్నికల ప్రచారానికి ఆర్ఎస్ఎస్ తోడ్పడటంలోని ఉపయోగాన్ని కాదనటం లేదు. కాని, అధికారంలోని ఉపయోగం మహాశక్తివంతమైనది. ఆర్ఎస్ఎస్ ప్రచారం బిజెపి విజయానికి ఉపయోగపడే దానికి అనేక రెట్లు, బిజెపి రాజకీయాధికారం ఆర్ఎస్ఎస్ లక్ష్యాలకు ఉపయోగపడుతుంది. దీనిని బట్టి తేలుతున్నదే మంటే, బిజెపి అధికార చక్రం, లేదా పరిపాలనా చక్రం లేదా ప్రజాదరణ చక్రం సజావుగా ముందుకు సాగకపోతే ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు ముందుకు పోయే చక్రం కూడా కుంటుపడుతుంది. ాశ్రీశ్రీ =ముఃు – తీర ప్రాంత నగరాలకు తీరని ముప్పుాఃజవితంఅవవత్ సుదీర్ఘ లక్ష్యాల కోసం ఒక సుదీర్ఘ ప్రస్థానాన్ని సాగిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఇటీవల ఒక క్లిష్ట దశలోకి ప్రవేశించాయని చెప్పాలి. ఆ లక్ష్యాల మంచి చెడులు ఏమిటన్నది ఒక చర్చ అవుతే, అవి ఏమైనప్పటికీ వారి ప్రయాణం ఆ దశలో ఏ విధంగా ఉంది? వారు ఆ లక్ష్యాలకు చేరువవుతున్నారా? అన్నవి మరొక చర్చ. లక్ష్యాలు ఏవైనప్పటికీ ఆ ప్రయాణం సవ్యంగా సాగనట్లయితే వారు విఫలమవుతున్నట్లే భావించాలి. కనుకనే ఆ రెండు సంస్థలకు క్లిష్ట దశ ఎదురవుతున్నది. మరిన్ని కనుగొనండి డీఎసం ఃజివి ఁ ఱుశ్రీవఱఙుతం లైఫ్ స్టైల్ ాశ్రీశ్రీ =ముఃు – చేరువవుతున్న చేనేత కులాలు క్లుప్తంగా చెప్పాలంటే, ఆర్ఎస్ఎస్ లక్ష్యం భారతదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చటం. ఇది వారు అనేదే గనుక మనం ఊహిస్తున్నది ఏమీ లేదు. ఆ సంస్థకు అనుబంధంగా మొదట ఏర్పడిన జనసంఘ్, తర్వాత స్థాపితమైన బిజెపిల లక్ష్యం ప్రభుత్వాధికారాన్ని సంపాదించి, దానిని హిందూ రాజ్యస్థాపన కోసం ఆర్ఎస్ఎస్‌కు ఒక సాధనంగా మార్చటం. ఆర్ఎస్ఎస్‌కు కార్యరంగం హిందూ మతం, తత్సంబంధిత ధార్మిక క్షేత్రం, సాంస్కృతిక రంగం. భారతదేశంలో అత్యధికులు హిందువులు అయినందున, వారిలో వ్యక్తులుగా, కుటుంబాలుగా, సామాజికులుగా మత విశ్వాసాలకు, ఆచరణలకు పరిమితమై ఉన్న మతాన్ని వారి మధ్య ఒక బంధనంగా మరింత బలపరచటం, వారి సుదీర్ఘ లక్ష్యంలో మొదటి అడుగు.దేశంలోని ఇతర మతాలు, విశ్వాసాల వారిని ప్రత్యర్థులుగా, శత్రువులుగా భావింపచేయటం రెండవ అడుగు. దేశంలోని భిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు వాటి ఉనికితో అవి జీవించటం వల్ల దేశ ఉనికికి, ఐక్యతకు ప్రమాదం వాటిల్లుతుందని, అందువల్ల వాటి ప్రత్యేక ఉనికి రద్దయిపోయి తాము నిర్దేశించే ఏక త్రితభాష, సంస్కృతి ఆధిపత్యాలలోకి ఒదిగిపోయేట్లు చేయాలన్నది మూడవ అడుగు. చివరగా వేర్వేరు ప్రాంతాలు, సామాజిక తరగతుల వారికి తమవైన వేర్వేరు రాజకీయ సిద్ధాంతాలు, విశ్వాసాలు ఉండేందుకు అనుమతించరాదని, అటువంటి భిన్నత్వాలను అణచివేసి, తమ లక్ష్యాలకు అనుగుణమైన రూపాలు మాత్రమే మిగిలి ఉండేట్లు చూడాలన్నది నాల్గవ అడుగు. ఆయా భిన్నత్వాలు తాము చెప్పే ఏకత్వానికి భంగకరమన్నది వాదన. ఈ పద్ధతిలో తాము సాంస్కృతికంగా, సామాజికంగా ముందుకు వెళితే సరిపోతుందని, వేరే రాజకీయ సాధనాలను సృష్టించనక్కరలేదని మొదట కొన్ని దశాబ్దాల పాటు భావించారు. ఆ తర్వాత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడి తద్వారా ఎన్నికలూ అధికారాల దశను గమనించటంతో, తగిన



చర్చల తర్వాత ప్రత్యక్ష రాజకీయాల పట్ల వ్యతిరేకతను మార్చుకున్నారు. తమ లక్ష్యాల కోసం రాజకీయాలను, ప్రభుత్వాధికారాన్ని కూడా మరొక సాధనంగా ఉపయోగించుకోవచ్చునని నమ్మారు. ఆ విధంగా తిరిగిన మలుపు జనసంఘ్‌గా మొదలై బిజెపి వరకు వచ్చింది. ఒకవైపు మతం, సంస్కృతి, సామాజిక రంగాలలో ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు పనిచేస్తూ పోగా, మరొక వైపు వారి రాజకీయ పార్టీలు అధికార సంపాదన, దానిని ఉపయోగించి ఆర్ఎస్ఎస్ లక్ష్యాలను ముందుకు తీసుకుపోయే ప్రయత్నాలలో నిమగ్నమయాయి. ఈ విధమైన డబుల్ ఇంజన్ కృషి కొంతకాలం సజావుగా సాగి మంచి ఫలితాలనే ఇచ్చింది. ఒకవైపు హిందూ మత భావనలు, ఐక్యతలు, పరమతాల పట్ల వ్యతిరేకతలు, సెక్యులరిజం అనే యోచనల తిరస్కరణ, ఇది హిందువుల దేశం మాత్రమే అన్న నమ్మకాలు విస్తరించటం, బలపడటం కనిపించింది. మరొక వైపు బిజెపి అధికార విస్తరణ కూడా సాగింది. స్వంత బలంతో కొంత జరగగా, మధ్యేమార్గ పార్టీలు, వామపక్షాలు స్వయంకృతాపరాధాలతో బలహీనపడగా ఆ శూన్యంలోకి ప్రవేశించటం, పెద్ద పార్టీని ఆశ్రయిస్తే తమకు కొన్ని అవకాశాలు లభిస్తాయనే అవకాశవాద చిన్న పార్టీలు ఇటువైపు మళ్లటం వల్ల మరికొంత జరుగుతూ వచ్చింది. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ఎడిటోరియల్ కాలమ్స్ ాశ్రీశ్రీఱఅళ్రీఆఆ దీతీఖఅష్ట మొత్తం మీద అటు ఆర్ఎస్ఎస్, ఇటు బిజెపిల పురోగతి కొంతకాలం పాటు వారి దృష్టిలో సంతృప్తికరంగా సాగింది. ఆ ప్రయాణం అదే విధంగా మరికొంత కాలం నిరాఘాటంగా జరిగి ఉంటే ఏమియేది? ఇక్కడ జోస్యం ఏమీ చెప్పటం లేదుగాని, తార్కికంగా ఆలోచించినట్లయితే వారి లక్ష్యాలు ఇంకా చాలా వరకు ముందుకు పోయేవి. సూటిగా అనుకోవాలంటే ఆర్ఎస్ఎస్ తొలుత లక్ష్యంగా పెట్టుకున్న హిందూ రాజ్యం సంపూర్ణ రూపంలో కాకపోయినా, ఒక ముసాయిదాగా సిద్ధించి ఉండేదేమోననిపిస్తుంది. కాని ఆ పథకం క్రమంగా భంగపడుతున్నట్లు తోస్తున్నది. ఆర్ఎస్ఎస్ వైపు నుంచి, బిజెపి వైపు నుంచి, వారిద్దరిని కలిపిన డబుల్ ఇంజన్ సారథ్యం వైపు నుంచి కూడా. వారికి ఒక క్లిష్ట దశ మొదలైందని మొదట అనుకున్నది అందువల్లనే. మరిన్ని కనుగొనండి వార్తల సేకరణ టెక్ ట్రెండ్స్ ఆధ్యాత్మిక కంటెంట్ అది ఎట్లానో కొన్ని వివరాలు చూద్దాము. ఇక్కడ మొదట గుర్తించవలసిన ఏమంటే, ఆర్ఎస్ఎస్ తన ఒరిజినల్ తరహాలో తమ లక్ష్యాల కోసం సాంస్కృతిక, సామాజిక రంగాల కృషికి పరిమితమై ఉంటే పురోగమనం కూడా పరిమితంగానే ఉండేది. కాని రాజ్యాధికారాన్ని జనసంఘ, బిజెపి రూపాలలో ఉపయోగించుకున్నందు వల్ల మాత్రమే అందుకు వేగం వచ్చింది. అనగా, అధికారం అనే వాహనంపై, అది సజావుగా పనిచేయటంపై, దాని వేగంపై ఆర్ఎస్ఎస్ లక్ష్యాల పురోగమన వేగం కూడా ఆధారపడిఉన్న మాట. బిజెపి ఎన్నికల ప్రచారానికి ఆర్ఎస్ఎస్ తోడ్పడటంలోని ఉపయోగాన్ని కాదనటం లేదు. కాని, అధికారంలోని ఉపయోగం మహాశక్తివంతమైనది.

ఆర్ఎస్ఎస్ ప్రచారం బిజెపి విజయానికి ఉపయోగపడే దానికి అనేక రెట్లు, బిజెపి రాజకీయాధికారం ఆర్ఎస్ఎస్ లక్ష్యాలకు ఉపయోగపడుతుంది. దీనిని బట్టి తేలుతున్నదేమంటే, బిజెపి అధికార చక్రం, లేదా పరిపాలనా చక్రం లేదా ప్రజాదరణ చక్రం సజావుగా ముందుకు సాగకపోతే ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు ముందుకు పోయే చక్రం కూడా కుంటుపడుతుంది. ఇందులో మరొక సూక్ష్మం కూడా ఉంది. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్‌ను ఆవరించుకుని కనిపిస్తున్న బలంలో, లేదా సమూహాలలో, తగినంత కృత్రిమత్వం కూడా ఉంది. ఆ సంస్థ సహజమైన బలం కొంత కాగా, బిజెపి రాజకీయ అధికారంతో కలిగిన ఆకర్షణ, అందువల్ల చేరి వచ్చిన సమూహాల బలం కొంత. ఒకసారి అధికారం పోతే ఈ ఆకర్షణలు తగినంత తగ్గుతాయి. యథాతథంగా ఆర్ఎస్ ఎస్ భావజాలం చాలా బలమైనదే. కాని, ఏ భావ జాలానికి సంబంధించి ఏ వ్యవస్థలోనైనా సమాజం వైపు కొంత కృత్రిమత్వం ఉండి తీరుతుంది. అటువంటి సహజస్థితే ఆర్ఎస్ఎస్ విషయంలో బిజెపి అధికారం మూలంగా కనిపిస్తున్నది. ఇక్కడనే రెండవ సూక్ష్మం కూడా ఒకటున్నది. పైన అనుకున్నట్లు, మధ్యేమార్గ పార్టీలు, వామపక్షాలు విఫలమైనందు వల్ల ఏర్పడిన శూన్యంలోకి బిజెపి రాజకీయంగా, వచ్చిచేరటమే గాక, ఆర్ఎస్ఎస్ భావ జాలం కూడా ఆయా నిరాశ చెందిన వర్గాలకు ఆకర్షణ గా మారింది. అటువంటి శూన్యం లేనట్లయితే బిజెపికి గాని, ఆర్ఎస్ఎస్‌కు గాని అవకాశాలు లభించటం తేలికయేది కాదు అనగా, ఇతర శక్తులు తమ వైఫల్యాలను సవరించుకుని, ఆ శూన్యాన్ని తగ్గించగలిగితే ఆర్ఎస్ఎస్ పట్ల, బిజెపి పట్ల ఆకర్షణ తగ్గుతాయి. సేవ ఆర్ఎస్ఎస్, బిజెపిలకు ఇది క్లిష్ట దశ అవుతుండటానికి కారణాలు ఏమిటో ఇపుడు చూద్దాము. ఒక్క మాటలో చెప్పాలంటే, వారిద్దరి ఉమ్మడి లక్ష్యాలకు ప్రధాన సాధనం అనుకున్న రాజకీయాధికార నిర్వహణలో, పరిపాలనలో బిజెపి విఫలం కావటం మొదలైంది. వైఫల్యాలు కేంద్రంలో, రాష్ట్రాలలో అనేక రూపాలలో కనిపిస్తున్నాయి. హిందూ మత ప్రభావ పరిధిలోకి వచ్చిన వారితో సహా వేర్వేరు తరగతులకు ఆశలు, భ్రమలు తగ్గుతున్నాయి. ఆ లక్షణాలు 2024 ఎన్నికల నాటి నుంచే మొదలు కావటం వల్ల బిజెపి సీట్లు అంచనాలకు తగినట్లు పెరగకపోగా 2019 కన్న, 2014 కన్న తగ్గాయి. ఇతరులపై ఆధారపడి తప్ప ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. ఓట్ల శాతాలు సైతం పడిపోవటం కనిపిస్తున్నది. లోటుపాట్లను గుర్తించి సరిదిద్దుకునేందుకు బదులు, దిక్కుతోచని భయానికి గురికావటం కనిపిస్తున్నది. ఆ భయంతో కొత్త తప్పులు, కొత్త వైఫల్యాలు మొదలయ్యాయి. అవేమిటో అందరూ గమనిస్తున్నదే గనుక ఇక్కడ ప్రత్యేకించి చర్చించనక్కరలేదు. ఆ తప్పులు, వైఫల్యాల మూలంగానే 2024 ఫలితాల నుంచి ఈ రెండేళ్లలో భయాలు కలిగి, భిన్నాభిప్రాయాలు పెరిగి, ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ రెండుసార్లు బిజెపి నాయకత్వాన్ని బహిరంగా విమర్శించవలసి వచ్చింది. తర్వాత కూడా చెదురు మదురు మందలింపులు వినవస్తూనే ఉన్నాయి. కాని అధికారం ఎటువంటిదంటే, దానిని తగినంతకాలం ఎదురులేని రీతిలో అనుభవించి ఆ మత్తు ఆవరించిన వారు, ఆత్మ పరిశీలన చేసుకుని తమను తాము సంస్కరించుకోవటం అరుదుగా తప్ప జరగదు. వెరశి ఫలితం మాత్రం బిజెపి అధికార పురోగమనానికి, ఆర్ఎస్ఎస్ లక్ష్యాల పురోగతి ఇంతకాలం వలె సాగేందుకు వీలు కాని క్లిష్ట దశ మొదలైంది.

– టంకశాల అశోక్( దూరదృష్టి)
(రచయిత సీనియర్ సంపాదకులు)

# చేరువవుతున్న చేనేత కులాలు

చేనేత వర్గాల వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో చేనేత కులాల వారందరూ ఏకమవుతున్నారు. చేనేత వర్గం వారు విద్య, వ్యాపారపరంగా ఎదుగుతూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నప్పటికీ, రాజకీయంగా తగిన ప్రాధాన్యత లేదన్న భావన వారిలో నెలకొంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వ్యవసాయం తరువాత అత్యధిక మంది చేనేత, దాని అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అంతేకాకుండా, ఈ రెండు రాష్ట్రాలకు చెందిన చేనేతకులాల వారు విద్య, వైద్యం, వ్యాపార రంగాలలో ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నారు. మన దేశంలో తరతరాలుగా చేనేత వృత్తిపైనే జీవించే కులాలు అనేకం ఉన్నాయి. పద్మశాలి, దేవాంగ, తొగట, తొగట వీరక్షత్రియ, భావసార క్షత్రియ, కుర్ని, జాంద్ర, పట్టుసాలి, స్వకులశాలి, కురిమిశెట్టి (కుర్ని), నెస్సి, సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, కరికాల భక్తులు, సాధనాసురులు, ఖత్రి, నీలి, నీలకంఠి, కోస్టి, మొదలియార్, కైకాల మొదలియార్, సాలియర్, దేవాంగ చెట్టియార్, సౌరాష్ట్రియన్, పట్టుసాలియర్, కైకోలన్, సెంగుంత వంటి అనేక చేనేత కులాల వారు ఉన్నారు. ఇందులో దాదాపు 18 చేనేత కులాల వారు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్నారు. తీర ప్రాంత



నగరాలకు తీరని ముప్పు మరిన్ని కనుగొనండి భాషా కోర్సులు నేర్చుకోండి డిక్షనరీలు పోల్చిచూడండి తాజా వార్తలు చూడండి ఇందులో కొన్ని కులాలు జాతీయస్థాయిలో అత్యంత వెనుకబడిన కులాల (ఎంబిసి) జాబితాలో ఉన్నాయి. చేనేత కులాల వారు అన్ని రంగాలలో పరస్పరం సహకరించుకుంటూ, రాజకీయంగా కూడా ఎదగడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగే, ఈ కులాల మధ్య ఐక్యత కోసం వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్, ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్, అఖిల భారత పద్మశాలి సంఘం, ఇతర చేనేత కుల సంఘాల వారు తీవ్రంగా కృషి చేస్తున్నారు. చేనేత కులాల వారు రాజకీయంగా బలపడటంతోపాటు, చట్టసభల్లో తమ వాటా స్థానాల కోసం ప్రయత్నించాలని నిర్ణయించుకున్నారు. చేనేత ఉత్పత్తులు, ఆప్కో ప్రక్షాళన, చేనేత సహకార సంఘాల సమస్యలపై ఓ వైపు చేనేత కార్మిక సంఘం వారు ఈ నెల 2న ఏపిలోని మంగళగిరిలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి, చేనేత ఉద్యమ శంఖారావం పూరించారు. ఒకే మార్గం– ఒకే గమ్యం, చేనేత వర్గాలను ఏకం చేద్దాం అన్న పిలుపుతో ఈ నెల 5న అమెరికాలోని

## 27 అడుగుల విశ్వరూపంతో కృష్ణయ్య? - పాండవుల కోసం రాయబారిగా వెళ్లిన చోటే ఆలయం!

ఆలయాల నగరంగా పేరొందిన కంచిలో ఓ ఆలయంలో శ్రీకృష్ణుడు పాండవ దూత పెరుమాళ్‌గా పూజలందుకుంటున్నాడు. 108 ప్రసిద్ధ శ్రీ వైష్ణవ దివ్యదేశాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న ఆలయంలో శ్రీకృష్ణుడు 27 అడుగుల విశ్వరూప విగ్రహంగా భాసిల్లుతున్నాడు.



### ఆలయాల నగరం కాంచీపురం!

ఆలయాల నగరంగా విరాజిల్లుతున్న కాంచీపురంలో అతి ప్రాచీన ఆలయంలో శ్రీకృష్ణుడు పాండవ దూత పెరుమాళ్?గా పూజలందుకుంటున్నాడు. 8వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం సుప్రసిద్ధ శ్రీ వైష్ణవ దివ్య దేశాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. కంచిలోని అతి పురాతనమైన ఆలయాల్లో ఇది కూడా ఒకటని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. మహాభారత కాలం నుంచే ప్రాధాన్యత సంతరించుకున్న ఈ ఆలయ స్థల పురాణం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### ఆలయ స్థల పురాణం

ఈ ఆలయంలో పార్థసారథిగా వెలసిన పెరుమాళ్ గురించి ఓ ఆసక్తికరమైన పౌరాణిక గాథ ప్రచారంలో ఉంది. పాండవుల అజ్ఞాత వాసం తర్వాత వారి కోరిక మేరకు శ్రీకృష్ణుడు రాయబారిగా హస్తినాపురం నుంచి కౌరవ సభకు వెళ్లాడు. ధర్మరాజు శ్రీకృష్ణుని ద్వారా కౌరవులకు అర్ధరాజ్యం కాకపోయినా అయిదు ఊళ్లయినా ఇవ్వమని రాయబారం పంపాడు.

### దుర్యోధనుని పన్నాగం

దుష్టుడైన దుర్యోధనుడు దూతగా వచ్చిన శ్రీకృష్ణ పరమాత్మను ఎలాగైనా మట్టుబెట్టి పాండవులను దిక్కులేని వాళ్లుగా చేయాలని పన్నాగం పన్నాడు. ఆ మేరకు వెదురు కర్రలతో ఒక పెద్ద సింహాసనాన్ని చేయించాడు. శ్రీకృష్ణుని సంహరించాలని ఉపాయంగా ఆ సింహాసనం కింద సైనికులను దాచిపెట్టాడు.

### సర్వం తెలిసిన జగన్నాటక సూత్రధారి

అయితే సర్వజ్ఞుడైన శ్రీకృష్ణ పరమాత్మ ఆ వెదురు సింహాసనంపై ఆసీనుడై తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. ఆ ప్రభావంతో ఆ సింహాసనం కిందనున్న సైనికులంతా హతమయ్యారు. ఇందుకు సంబంధించిన చిహ్నాలు ఇక్కడ అద్భుతంగా దర్శనమిస్తాయి.

### ఆకట్టుకునే శ్రీకృష్ణుని విగ్రహం

కౌరవసభలో ఆనాడు జరిగిన ఈ ఘటనను తలపించేలా ఇక్కడ గర్భాలయంలో శ్రీకృష్ణుని విగ్రహం వెలసి ఉంది. ఈ విగ్రహాన్ని దర్శించగానే శ్రీకృష్ణ రాయబార ఘట్టం, కృష్ణ పరమాత్మ విశ్వరూపం కనుల ముందు మెదిలి భక్తిభావంతో ఒళ్లు పులకిస్తుంది. దాదాపు 27 అడుగుల ఎత్తులో కనిపించే శ్రీకృష్ణుని విశ్వరూప విగ్రహం దివ్య ప్రభలతో విరాజిల్లుతోంది.

### రుక్మిణి సమేతంగా

ఇక్కడ స్వామి నల్లరాతిపై రుక్మిణి సమేతంగా కొలువై ఉన్నాడు. విశాలమైన పీఠంపై ప్రశాంత వదనంతో వెలసిన పార్థసారథి తన భక్తులకు ఆశీస్సులు అందిస్తున్నాడు.
పురాణ పురుషులు సంచరించిన పుణ్యభూమి అర్జునుని మునిమనవడు అయిన జనమేజయుడు ఈ క్షేత్రంలో తపస్సు చేసి, స్వామిని ఆరాధించినట్లుగా తెలుస్తోంది. అలాగే హరిత ముని కూడా ఇక్కడ శ్రీకృషుని పార్థసారథిగా సేవించినట్లుగా చారిత్రక ఆధారాలున్నాయి. అలాగే విష్ణు భక్తులైన పెరియాళ్వార్, తిరుమళి పేయాళ్వార్, తిరుమంగై వంటి అనేక మంది ఆళ్వార్లు ఇక్కడ స్వామిని సేవించి తరించారు.

### పూజోత్సవాలు

పార్థసారథి ఆలయంలో ప్రతిరోజు నిత్యపూజలు, త్రికాల హారతులు ఆగమ శాస్త్రానుసారం జరుగుతాయి. ఇక శ్రీకృష్ణ జన్మాష్టమిని ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఇక్కడ జరిగే ఉత్సవాలను వీక్షించడానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

### ఎలా చేరుకోవాలి?

తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై నుంచి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాంచీపురానికి దేశం నలుమూలల నుంచి మెరుగైన రవాణా సౌకర్యాలున్నాయి. కంచిలోని ఈ ప్రాచీన ఆలయానికి ప్రైవేటు వాహనాలలో సులభంగా చేరుకోవచ్చు. కంచిలో వెలసిన ఈ పార్థసారథి స్వామి దర్శనం సకల శుభాలను అందించి మోక్షాన్ని ప్రసాదిస్తుందని విశ్వాసం. ఈ కృష్ణాష్టమి సందర్భంగా మనం కూడా పార్థసారథి పెరుమాళ్ ఆలయాన్ని దర్శించి తరిద్దాం.

### ఓం నమో భగవతే వాసుదేవాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## వినాయక చవితి నుంచి 21 రోజుల పాటు కాణిపాకంలో బ్రహ్మోత్సవాలు!

సత్య ప్రమాణాల దేవునిగా ప్రసిద్ధి చెందిన కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో ఈ నెల 14 నుంచి అక్టోబర్ 4 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు. 21 రోజుల పాటు వైభవంగా జరగనున్న ఉత్సవాలు.

విఘ్న వినాయకుడు

హిందూ సంప్రదాయం ప్రకారం ఎలాంటి శుభకార్యం చేయాలన్నా మొదటిగా పూజించేది వినాయకుడ్ని. వినాయకుడిని పూజిస్తే శుభం కలుగుతుందని ప్రజల నమ్మకం. వినాయకుడ్ని తలచుకోగానే అందరికీ గుర్తుకొచ్చేది పవిత్రమైన కాణిపాకం క్షేత్రం. తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన వినాయక క్షేత్రాల్లో కాణిపాకం ఒకటి. ఇక్కడ వినాయకుడు ప్రతిష్ఠిత గణపతి కాదు. స్వయంభువు వినాయకుడు. చిత్తూరు జిల్లాలో వెలసిన సత్య ప్రమాణాల దేవుడు

తిరుమల యాత్రకు వెళ్లినవారు తప్పకుండా దర్శించుకునే దేవాలయం కాణిపాకం. ఈ వినాయకుడు రోజురోజుకి పెరిగి భగవంతుని మహిమ ఎటువంటిదో చూపిస్తున్నాడు. ఇక్కడ స్వామి బావిలో వెలసి ఉంటాడు. ఇంతటి మహిమాన్వితమైన కాణిపాకం క్షేత్రం త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. 21 రోజుల పాటు జరగనున్న ఈ బ్రహ్మోత్సవాల విశేషాలు ఇప్పుడు చూద్దాం.

వార్షిక బ్రహ్మోత్సవాల షెడ్యూల్ ఇదిగో!

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు 2026 సెప్టెంబర్ 14 నుంచి అక్టోబర్ 4 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. మొత్తం 21 రోజుల పాటు వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి వివిధ వాహన సేవలు, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.





సెప్టెంబర్ 14, సోమవారం వినాయక చవితి పండుగ సందర్భంగా జరిగే పుష్పకావళ్లు, రాత్రి జరిగే గ్రామోత్సవంతో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.

సెప్టెంబర్ 15, మంగళవారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహన సేవ నిర్వహిస్తారు.

సెప్టెంబర్ 16, బుధవారం రాత్రి బంగారు నెమలి వాహన సేవ జరుగుతుంది.

సెప్టెంబర్ 17, గురువారం మూషిక వాహన సేవ జరుగుతుంది.

సెప్టెంబర్ 18, శుక్రవారం ఉదయం బంగారు చిన్న శేష వాహన సేవ, రాత్రి బంగారు పెద్ద శేష వాహనాలపై ఊరేగుతూ గణపతి భక్తులను అనుగ్రహిస్తాడు.

సెప్టెంబర్ 19, శనివారం ఉదయం చిలుక వాహన సేవ, రాత్రి వృషభ వాహన సేవ జరుగుతుంది.

సెప్టెంబర్ 20, ఆదివారం గజ వాహన సేవ నిర్వహిస్తారు.

సెప్టెంబర్ 21, సోమవారం రోజున బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన రథోత్సవం జరగనుంది.

సెప్టెంబర్ 22, మంగళవారం పగలు శివాలయంలో శివపార్వతుల భిక్షాండి ఉత్సవం, సాయంత్రం తిరుకళ్యాణ మహోత్సవం, రాత్రి అశ్వ వాహన సేవ నిర్వహించనున్నారు.

సెప్టెంబర్ 23, బుధవారం ధ్వజావరోహణం, సాయంత్రం వడాయత్తు ఉత్సవం, రాత్రి ఏకాంత సేవతో ప్రధాన బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ముగుస్తాయి. ఇక్కడితో శ్రీ వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాలలో మొదటి ఘట్టం పూర్తయి మరుసటి రోజు నుంచి రెండో ఘట్టం మొదలవుతుంది.

దేశంలో ఏ ఆలయాల్లో లేని విధంగా కాణిపాకంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం ప్రత్యేక ఉత్సవాలు పేరిట మరో విడత ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలు సెప్టెంబర్ 24, గురువారం నుంచి ప్రారంభం అవుతాయి. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

సెప్టెంబర్ 24, గురువారం అధికార నంది వాహన సేవ జరుగుతుంది.

సెప్టెంబర్ 25, శుక్రవారం రావణబ్రహ్మ వాహన సేవ జరుగుతుంది.

సెప్టెంబర్ 26, శనివారం విమానోత్సవ వాహన సేవ నిర్వహిస్తారు.

సెప్టెంబర్ 27, ఆదివారం సూర్యప్రభ వాహన సేవ జరుగుతుంది.

సెప్టెంబర్ 28, సోమవారం చంద్రప్రభ వాహన సేవ జరుగుతుంది.

సెప్టెంబర్ 29, మంగళవారం యాళి వాహన సేవ జరుగుతుంది.

సెప్టెంబర్ 30, బుధవారం కల్పవృక్ష వాహన సేవ జరుగుతుంది.

అక్టోబర్ 1, గురువారం రోజు పూలంగి సేవ జరుగుతుంది.

అక్టోబర్ 2, శుక్రవారం కామధేను వాహన సేవ జరుగుతుంది.

అక్టోబర్ 3, శనివారం పుష్పపల్లకి సేవ నిర్వహిస్తారు.

అక్టోబర్ 4, ఆదివారం రోజు జరగనున్న తెప్పోత్సవంతో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వారి 2026 వార్షిక ల కార్యక్రమాలు ముగియనున్నాయి.

కోలాహలంగా కాణిపాక క్షేత్రం

కాణిపాకంలో శ్రీ వరసిద్ధి వినాయకునికి అంగరంగ వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలను, ప్రత్యేక ఉత్సవాలను చూసేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి అసంఖ్యాక భక్తులు తరలివస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని ప్రత్యేక ఆభరణాలతో అలంకరిస్తారు. ప్రతిరోజు జరిగే వాహన సేవల్లో కోలాటాలు, చెక్కభజన, ఇతర కార్యక్రమాలతో కాణిపాక క్షేత్రం మొత్తం సందడిగా ఉంటుంది. నిత్యాన్నదానంకాణిపాక క్షేత్రంలో ప్రతినిత్యం నిత్యాన్నదానం జరుగుతుంది. ప్రత్యేకించి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరాయంగా అన్నప్రసాదం అందిస్తారు. వినాయక చవితి పండుగను అందరూ ఆనందంగా జరుపుకుని వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాలకు బయలుదేరి వెళ్దాం. గణనాథుని అనుగ్రహాన్ని పొందుదాం. ఓం శ్రీ మహా గణాధిపతయే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## కులదేవత, ఇష్టదేవత మధ్య తేడాలేంటి?



హిందూ మతంలో ఎంతో ంది దేవుళ్లు, దేవతల ప్రస్తావన ఉంది. అందులో కులదేవత, ఇష్టదేవత అంటే ఎవరు? గ్రామ దేవత, క్షేత్రపాలకుడి మధ్య తేడాలేంటి? కుటుంబాలు, కొన్ని సమూహాలు ఒక దేవుడిని పూజిస్తే, గ్రామం మొత్తం మరో దేవతను, ఇంకా ఆలయాల్లో అనేక దైవాలను పూజిస్తుంటారు. ఈ దైవాలందరూ ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా, సంప్రదాయ పరంగా పూజలు అందుకుంటుంటారు. కులదేవత (లేదా కులదేవి)ఒక వంశం లేదా కులానికి అధిష్టాన దైవం. హిందూ సంస్కృతిలో, ప్రతి కుటుంబంలోనూ కులదేవతకు అత్యంత గౌరవనీయమైన స్థానం ఉంటుంది. 'కులదేవత' అనే పదం 'కులం' (వంశం), 'దేవత' (దైవం) అనే పదాల కలయికతో ఏర్పడింది. ఈ దైవిక రక్షకుడు వంశ పారంపర్యానికి రక్షకుడిగా ఉంటాడు. కులదేవతను ఆరాధించడం అంటే పూర్వీకులను గౌరవించడం, కుటుంబంపై ఉన్న దైవిక రక్షణను గౌరవించడం అని అర్థం. ప్రతి గోత్రం లేదా వంశానికి ఒక ప్రత్యేక దైవం ఉంటారు. వీరు హనుమంతుడు, భైరవుడు లేదా దుర్గాదేవి రూపాలు కావచ్చు. వివాహాలు లేదా ముఖ్యమైన జీవిత ఘట్టాలకు ముందు జరిపే పూజలు, కార్యక్రమాలు, వంశాభివృద్ధి కోసం ఈ దైవం ఆశీస్సులు కోరడంతోనే ప్రారంభమవుతాయి. వివాహాలు, నామకరణం, గృహప్రవేశం వంటి ముఖ్యమైన కార్యక్రమాలకు ముందు కులదేవతలను పూజించాలి. కార్యక్రమాన్ని దైవిక ఆశీస్సులతో ప్రారంభించాలి. పండుగల్లాంటి ప్రత్యేక రోజుల్లో దీపం వెలిగించాలి. వినాయక విగ్రహం పెట్టాలనుకుంటున్నారా? – 'ఇలాంటిదైతే' ధనలాభం ఉంటుందంటున్న జ్యోతిషులు! ఇష్టదేవత – వ్యక్తిగత అనుబంధంఇష్టదేవత అంటే వ్యక్తిగత దైవం అని అర్థం. దైవంతో ఆత్మకు ఉండే ప్రత్యేక అనుబంధం. కృష్ణుడు, దుర్గ, గణేశుడు లేదా శివుడు వంటి దైవ రూపాలతో ఆకర్షణ లేదా అనుబంధం పెంచుకోవడమే ఇష్టదేవతగా చెప్పుకోవచ్చు. ఒక వ్యక్తి ఎవరితోనైతే గాఢమైన ఆధ్యాత్మిక సంభాషణను ఏర్పరచుకుంటారో ఆ దైవం. వ్యక్తి చైతన్యం విస్తరించే కొద్దీ ఇష్టదేవత మారవచ్చు, కాబట్టి ఈ అనుబంధం చాలా వ్యక్తిగతమైనది, ఆత్మ ఉద్ధరణకు దోహదపడేది. ఇష్ట దేవతలందరికీ నిర్దిష్టమైన మంత్రాలు ఉంటాయి. వాటిని జపించడం ద్వారా బంధం మరింత బలపడుతుంది. మీరు మీ కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లే వారితో మాట్లాడండి, మీ ఆశలను, కలలను పంచుకోవడం ద్వారా ప్రసన్నం చేసుకోవచ్చు. గ్రామ దేవత–గ్రామ సంరక్షకుడుగ్రామ దేవత ఒక గ్రామానికి లేదా నివాస ప్రాంతానికి మతపరమైన సంరక్షకుడు. కులదేవతలా కాకుండా, గ్రామ దేవత ఏ ఒక్క కుటుంబానికీ ప్రత్యేకం కాదు. ఒక నిర్దిష్ట గ్రామం లేదా ప్రాంతానికి చెందిన వారి సంప్రదాయం ఈ భావనలో అంతర్గతంగా ఉంటుంది. గ్రామాలు ఎంత చిన్నవైనా సంరక్షక దేవతను ఏర్పాటు చేసుకుంటారు. ప్రతి గ్రామంలో ముత్యాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ, గంగమ్మ, మైసమ్మ ఉంటారు. లింగమంతుల స్వామి, భైరవుడు, కాటమయ్య ఇలా పూజలందుకుంటుంటారు. గ్రామాల్లో ప్రబలే అంటువ్యాధులను దూరంగా ఉంచుతారని, వర్షాలు కురిపిస్తారని, తాము నివసించే ప్రాంతం, గ్రామాలకు రక్షణ కల్పిస్తారని నమ్ముతారు. పండుగలు, జాతరల ద్వారా సామూహికంగా మొక్కులు చెల్లించుకుంటారు. జంతు బలి, కొబ్బరికాయలు, పువ్వులు, పసుపును సమర్పిస్తారు. క్షేత్రపాలకుడు–పవిత్ర భౌగోళిక ప్రాంత సంరక్షకుడుక్షేత్రపాలకుడు అనే పదానికి అక్షరాలా 'ప్రాంత సంరక్షకుడు' అని అర్థం. ఇది సంస్కృత పదాలైన 'క్షేత్ర' (అంటే ప్రాంతం లేదా క్షేత్రం) 'పాల్' (సంరక్షకుడు) నుంచి వచ్చింది. పవిత్ర ప్రాంతాన్ని, ఆలయం సరిహద్దులను ప్రతికూల శక్తుల నుంచి సురక్షితంగా కాపాడడం ఈయన విధి. ప్రాచీన దేవాలయాల్లో క్షేత్రపాలకుని మందిరాలు ప్రత్యేకంగా ఉంటాయి. దైవత్వం మొదట రక్షిస్తుంది, ఆ తర్వాతే ప్రవేశానికి అనుమతిస్తుందని చెప్తుంటారు. అగరుబత్తీలు వెలిగించడం, ఆవనూనె సమర్పించడంతో పాటు ఆలయం లోపలికి వెళ్లే ముందు మందిర ప్రవేశద్వారం వద్ద ఉండే ద్వార పాలకులు, క్షేత్రపాలకులకు నమస్కరించాలి. ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## ఆత్మవిశ్వాసంతోనే ఎదుగుదల - పిల్లలను ఎలా డీల్ చేయాలో తెలుసా?



ఆత్మవిశ్వాసం, చిన్నారుల ఎదుగుదలకు ఎంతో కీలకం. ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం కల్పించేది ఇదే. పిల్లల బంగారు భవిష్యత్తుకు నిచ్చెనలా నిలిచే ఈ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులదే. విజయాల్లో పొగడ్తలు ఎంత ముఖ్యమో, ఓటమిలోనూ వారి వెన్నంటే ఉంటూ ప్రేరణ కలిగించడమూ అంతే ముఖ్యం. పిల్లలతో 'నీ కంటే ఎవరూ బాగా చేయలేరనే' ధోరణి సరికాదు. ఇలా చేస్తే, అదే భావన వారి మనసులో నిక్షిప్తమై, భవిష్యత్తులో సవాళ్లను అధిగమించడంలో మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా ఇది పిల్లల్లో దూకుడు, కోపం సమస్యలకు దారితీస్తుందంటున్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందాలంటే 'ఏదైనా చేసేయగలదు' అనడం కంటే 'వాళ్లంతట వాళ్లే చేయగలమనే' నమ్మకం కల్పించాలని సూచిస్తున్నారు. శ్రమను గుర్తించండి : ప్రయత్నం ఏదైనా పిల్లల శ్రమను తల్లిదండ్రులు గుర్తించాలి. గెలిచినప్పుడు పొగిడి, ఓడినప్పుడు నొచ్చుకునేలా మాట్లాడకూడదు. ఫలితం, ఎలా ఉన్నా అభినందిస్తే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. తమ విలువ గెలుపు, ఓటమిపై ఆధారపడి లేదని వారు గుర్తిస్తారు. బాధ్యతలు అప్పగించి : పిల్లలకు చిన్న చిన్న బాధ్యతలు అప్పగించి, సొంతంగా పూర్తి చేసేలా వారిలో ఆత్మవిశ్వాసం పెంచొచ్చు. ఆ పనుల్లో తల్లిదండ్రులు భాగస్వామ్యం ఉండకూడదు. వయసు పెరిగే కొద్దీ ఇంటి నిర్ణయాల్లో వారి అభిప్రాయం తీసుకోవాలి. ఫలితంగా, తల్లిదండ్రులు తమను నమ్ముతున్నారనే భావన కలుగుతుంది. దంపతుల మధ్య బంధం బలపడాలంటే – ఆ 'భరోసా' ఇస్తే చాలంటున్న నిపుణులు! నిర్ణయాలు తీసుకోవడంలో పిల్లలకు పూర్తి స్వేచ్ఛనివ్వాలి. అప్పుడే వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. ఫలితంతో సంబంధం లేకుండా వారి ప్రయత్నాన్ని అభినందించాలి. చాలా విషయాలు తల్లిదండ్రులను చూసే పిల్లలు నేర్చుకుంటారు. కాబట్టి, పని ఒత్తిడిని పిల్లలపై చూపించకూడదు. సమస్యలు వచ్చినప్పుడు ప్రశాంతంగా, ఓపికగా ఉంటే, ఆత్మవిశ్వాసంతో ఎలా ఉండాలో నేర్చుకుంటారు. – డాక్టర్ ఉమాజ్యోతి, సైకియాట్రీ ఇతరులతో పోల్చొద్దు : పిల్లలు విజయం సాధించినప్పుడు పొగడటమే కాదు, ఓటమి బాధను తగ్గించేలా తల్లిదండ్రులు ప్రవర్తించాలి. కొన్ని సందర్భాల్లో శ్రమకు తగిన ఫలితం రాకపోవచ్చు. అలాంటప్పుడు ఇతరులతో పోలుస్తూ మాట్లాడకూడదు. ఇది వారిని తీవ్ర నిరాశకు గురిచేసి, భవిష్యత్తులో మానసిక అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. సమస్యలు ఎదుర్కోనివ్వండి : పాఠశాలలో ఉపాధ్యాయులు మందలించినా, స్నేహితులతో గొడవైనా, హోంవర్క్ చేయడం మర్చిపోయినా తల్లిదండ్రులు వారి తరపునే మాట్లాడుతుం టారు. ఇలా చేయకూడదు. చిన్న చిన్న సమస్యల పరిష్కారాన్ని వారికే వదిలేయాలి. ఇలా చేస్తే తప్పొప్పులు తెలుసుకోవడంతో పాటు సమస్యలను ంగా ఎదుర్కోవడం అలవాటవుతుంది. పరధ్యానంగా ఉండొద్దు : పిల్లలు చెప్పే విషయాలు, సమస్య లను తల్లిదండ్రులు శ్రద్ధగా విని పరిష్కారాన్ని విశ్లేషించాలి. పరధ్యానంగా, సెల్?ఫోన్, టీవీ చూస్తూ బిజీగా ఉన్నట్లు వినొద్దు. ఇలా చేస్తే తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదనే భావన కలిగి, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.

గడిపే సమయం ముఖ్యమే : మాటల ద్వారా పిల్లలకు ఇచ్చే ప్రేరణ కంటే గడిపే సమయమే చాలా ముఖ్యం. రోజుకి కనీసం 10 నిమిషాలు మాట్లాడినా, ఆటలాడినా, కలిసి వాకింగ్?కి వెళ్లిన వారిలో భరోసాను నింపుతుంది. ఏదైనా సాధిస్తామనే ఆత్మవిశ్వాసం వారిలో కలుగుతుంది. ముఖ్యంగా, ఏళ్లు దాటిన పిల్లలకు తండ్రి అందుబాటులో ఉండటం ముఖ్యం. తండ్రి మాట్లాడే ప్రతి మాట వారిపై ప్రభావం చూపిస్తుంది. కుటుంబ అవసరాలు తీర్చడమే కాదు, ఓ తండ్రిగా పిల్లల మనసులో

# పనితీరే ప్రామాణికం.. గెలుపే లక్ష్యం : పంచుమర్తి అనురాధ

- స్థానిక ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలి
- ఎమ్మెల్యే రోషన్ కుమార్
- ఆర్కే ఫంక్షన్ హాల్ లో టీడీపీ కీలక భేటీ



**చింతలపూడి, సెప్టెంబర్ 12 :** చింతలపూడి పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో శనివారం చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా ఎన్నికల అబ్జర్వర్ పసుమర్తి అనురాధ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూటమి అభ్యర్థులను 100 శాతం గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. అభ్యర్థుల ఎంపికలో పనితీరు, పార్టీకి చేసిన సేవలే ప్రామాణికమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు ఖరారైన వెంటనే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. అత్య రాజకీయాలకు అడ్రస్ గా మారిన వైసీపీ కొన్ని అరాచక శక్తులను వెంటబెట్టుకుని తప్పుడు ప్రసారాలు చేస్తోందని, డీఎస్సీ ఉపాధ్యాయులను కూడా కించపరిచే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రతి టీడీపీ కార్యకర్త, నాయకుడు వైసీపీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ 2029 సార్వత్రిక ఎన్నికలకు ఈ స్థానిక ఎన్నికలే పునాది అని అన్నారు. కూటమి పార్టీల మధ్య , విభేదాలను పక్కనపెట్టి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రూపు రాజకీయాలకు ముగింపు పలకాలని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు మనం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి తెలిసేలా పనిచేయాలని సూచించారు. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు బడేటి రాధా కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కూటమికి అనుకూలమైన వాతావరణం ఉందని, ముఖ్యంగా చింతలపూడి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోనూ కూటమి జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రతి బూత్ నుంచి పార్టీని బలోపేతం చేయాలని, బూత్ కమిటీలను పటిష్టం చేస్తే విజయం మనదేనని అన్నారు. రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన సహకార వ్యవస్థను కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెడుతోందని, రైతులకు అండగా నిలబడుతోందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రైతులు, సహకార సంఘాల సభ్యులంతా కూటమికే అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కూటమి బలంగా ఉందని, అభ్యర్థుల ఎంపికలో కూటమి నేతలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేష మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని, అలాంటి ప్రచారాన్ని కార్యకర్తలు దీటుగా తిప్పికొట్టాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మురళి మాట్లాడుతూ... ఈ స్థానిక ఎన్నికలు నియోజకవర్గ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, అనుభవజ్ఞులైన నాయకులు, యువత సమన్వయంతో పనిచేసి కూటమి విజయానికి కృషి చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ యంత్రాంగం సిద్ధంగా ఉందని, నాలుగు మండలాల్లో ఏకగ్రీవాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ముందుగా ఈ కార్యక్రమంలో హాజరైన వారందరూ వారి యొక్క పేర్లు రిజిస్టర్ చేసుకుని లోపలికి రావడం జరిగింది, కార్యక్రమం ఆద్యంతం చాలా క్రమశిక్షణ గా జరిగింది,

ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు- గ్రామ పార్టీ అధ్యక్షులు

- క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు
- కన్వీనర్లు, కో-కన్వీనర్లు
- అనుబంధ కమిటీ సభ్యులు
- మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు
- తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచులు
- తెలుగుదేశం పార్టీలో గౌరవ పదవులు పొందిన వారందరూ
- నీటి సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు
- అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు
- దేవాలయాల కమిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు
- ఇతర గౌరవ పదవులు పొందిన వారందరూ- నామినేటెడ్ పదవులు పొందిన అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెన్షన్ల దరఖాస్తు గడువు తేదీ పెంచాలి సిపిఐ డిమాండ్



**కామవరపుకోట, సెప్టెంబర్ 11,** కూటమి ప్రభుత్వం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల దరఖాస్తు గడువు తేదీని పెంచాలని కామవరపుకోట సిపిఐ నాయకులు టీవీఎస్ రాజు డిమాండ్ చేశారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తుదారులు సచివాలయానికి వెళ్లి వెనక్కి వస్తున్నారని, ఈ నెలాఖరు వరకు కూడా గడువు పెంచాలని సిపిఐ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు ఆదివారం పండగ రూపంలో రెండు రోజులు వృధా అయ్యాయని ఈ నెలాఖరు వరకు పెంచాలన్నారు. దీంతోపాటు సచివాలయ ఉద్యోగులు ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ అంటూ సచివాలయం వద్ద ఉండటం లేదని, డిజిటల్ అసిస్టెంట్లు సచివాలయాల్లో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల హామీలలో భాగంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వాగ్దానాలను అమలు పరచాలన్నారు. అలాగే పెన్షన్ల దరఖాస్తు కోసం కుల ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని, వయసు మాత్రమే పరిగణలోకి తీసుకుని పెన్షన్ అందజేయడానికి అర్హతే ప్రామాణికంగా అందించాలన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన అంగన్వాడి ఆశ వర్కర్లకు సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పెన్షన్ పొందే అర్హత లేదని అనటం విడ్డూరంగా ఉందన్నారు. పదివేల రూపాయల ఉద్యోగస్తులు సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వ పథకాలు అందకుండా చేయటం దారుణం అన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా 50 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, గుద్దేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావనలతో వినాయక చవితి నిర్వహించుకోవాలి: సిఐ సుభాష్



**ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం, సెప్టెంబర్ 12,** ఆధ్యాత్మిక భావనలతో వినాయక చవితి నిర్వహించుకోవాలనీ జంగారెడ్డిగూడెం సిఐ సుభాష్ సూచించారు. శనివారం సాయంత్రం కామవరపుకోట మండలం తడికలపూడి శివాలయం వద్ద జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సుభాష్ మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాట్లు, నిమజ్జనం, కార్యక్రమాలు వివరాలను ఆన్లైన్లో పొందుపరచడంతో పాటు పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. శాంతియుతంగా ఎటువంటి గొడవలు లేకుండా ఉత్సవాలను ఆధ్యాత్మిక భావనలతో జరుపుకోవాలని సూచించారు. ఎస్సై వల్లి పద్మ ఉత్సవ నిర్వహకులు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్: 1,60,107 కేసుల పరిష్కారం

**అమీర్ హుస్సేన్... క్రైమ్ బ్యూరో చీఫ్**




**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని నాంపల్లి సెషన్స్ డివిజన్ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, సంబంధిత పక్షాల మధ్య పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులు పరిష్కరించబడ్డాయి. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మొత్తం 1,60,107 కేసులు పరిష్కరించబడ్డాయి. ఇంత పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం వల్ల అనేకమందికి సత్వర న్యాయం లభించడమే కాకుండా, సుదీర్ఘ న్యాయ ప్రక్రియలకు సంబంధించిన సమయం మరియు ఖర్చులు కూడా ఆదా అయ్యాయి. గౌరవనీయులైన ఇన్‌ఛార్జ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం.ఎస్.ఎం. అర్చన కుమారి ముఖ్య అతిథిగా హాజరై, సంబంధిత వ్యక్తులకు పరిష్కార ఉత్తర్వులను (అవార్డులను) అందజేశారు. రాజీకి అనువైన పెండింగ్ కేసులను గుర్తించడం, సంబంధిత పక్షాలతో చర్చలు జరపడం మరియు పరస్పర అంగీకారం ఆధారంగా పరిష్కారాలను సులభతరం చేయడంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు సంబంధిత అధికారులు ఎంతో కృషి చేశారు. లోక్ అదాలత్ ప్రక్రియ కేసుల సత్వర పరిష్కారానికి దోహదపడిందని, దీనివల్ల ప్రజలకు సమయం మరియు న్యాయపరమైన ఖర్చులు ఆదా అవ్వడమే కాకుండా, వివాదాలు స్నేహపూర్వకంగా పరిష్కరించబడ్డాయని అధికారులు పేర్కొన్నారు. సమాజంలోని పేద మరియు బలహీన వర్గాలకు చెందిన అర్హులైన వ్యక్తులకు న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని వారు తెలిపారు. తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిష్కరించబడిన కేసులకు సంబంధించిన ఉత్తర్వులను సంబంధిత వ్యక్తులకు అందజేశారు. తమ కేసులు త్వరగా పరిష్కారం కావడం పట్ల లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సందర్భంగా గౌరవనీయులైన ఇన్‌ఛార్జ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం.ఎస్.ఎం. అర్చన కుమారి మాట్లాడుతూ, లోక్ అదాలత్ స్నేహపూర్వక వాతావరణంలో కేసుల సత్వర పరిష్కారానికి వీలు కల్పిస్తుందని, తద్వారా సంబంధిత పక్షాలకు సమయం మరియు డబ్బు ఆదా అవుతాయని పేర్కొన్నారు. పరస్పర అంగీకారం ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా న్యాయసేవా అధికార సంస్థ (నాంపల్లి సెషన్స్ డివిజన్) కార్యదర్శి శ్రీమతి ఈ. శ్రీదేవి ఈ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఆమె లోక్ అదాలత్ ప్రాముఖ్యతను మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలను వివరించారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం మరియు డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, రెండు పక్షాలకు సంతృప్తికరమైన ఫలితం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. అర్హులైన వ్యక్తులు ఉచిత న్యాయ సహాయ సేవలను వినియోగించుకోవాలని కూడా ఆమె ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ జె. విక్రమ్ (4వ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి), శ్రీ ఎం. శ్రీనివాస్ (అదనపు పోలీస్ కమిషనర్, హైదరాబాద్), శ్రీ ఇ. రామ్ రెడ్డి (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, హైదరాబాద్), శ్రీ ఆర్. బలరాజ్ గౌడ్ (అధ్యక్షులు, వీజజదీ నాంపల్లి) మరియు శ్రీమతి ఇ. శ్రీదేవి (కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ, సెషన్స్ విభాగం నాంపల్లి, హైదరాబాద్) పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి: డీజీపీ



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 12 :** వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా (ం) రాజమహేంద్రవరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు పటిష్ఠమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని భౌగోళిక స్వరూపం, పుష్కరాల సమయంలో ఏర్పడే రద్దీ, ఘాట్లు, ట్రాఫిక్ పరిస్థితులు, పోలీస్ శాఖ చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లపై డీజీపీ చర్చించారు. 2027 ఫిబ్రవరిలోపు పోలీస్ కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ నిర్మాణాలు పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని డీజీపీ దిశానిర్దేశం చేశారు. మల్టీపుల్ పుష్కర్ జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి, అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని డీజీపీ సూచించారు. మైక్రో టీమ్స్‌ను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సాంకేతిక పరికరాలను పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, వారానికి ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సూచించారు. ఆయా పనుల పురోగతిని అంచనా వేసి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, ఫీల్డ్ సిబ్బంది ద్వారా రియల్ టైమ్ సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరేలా సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారుఈ పుష్కరాల సమయంలో స్థానికంగా నివసించే ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక ఏర్పాట్లు రూపొందించుకోవాలని డీజీపీ ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన పనులన్నీ నిర్ణీత గడువులో పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో జాయింట్ క్యాలెండర్ రూపొందించుకోవాలని సూచించారు. సీనియర్ స్కూల్ విద్యార్థులతో పాటు ఇతర వలంటీర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకుని భక్తులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశించారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారానికి అవార్డుల పంపిణీ

**అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్**




**హైదరాబాద్:** జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) మరియు నాంపల్లి, హైదరాబాద్ సెషన్స్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో, సంబంధిత పక్షాల మధ్య పరస్పర అంగీకారంతో వివిధ రకాల కేసులు పరిష్కరించబడ్డాయి. గౌరవనీయ ఇన్‌చార్జ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం.ఎస్.ఎం. అర్చన కుమారి గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేసులు పరిష్కరించబడిన సంబంధిత వాదులకు ఆమె లోక్ అదాలత్ అవార్డులను (పరిష్కార ఉత్తర్వులను) పంపిణీ చేశారు. జాతీయ లోక్ అదాలత్ సన్నాహకంలో భాగంగా, న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు అధికారులు సామరస్యపూర్వక పరిష్కారానికి అనువైన పెండింగ్ కేసులను గుర్తించడానికి, వాదులతో చర్చలు జరపడానికి మరియు పరస్పర అంగీకారం ఆధారంగా పరిష్కారాలను సులభతరం చేయడానికి శ్రద్ధగా పనిచేశారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించడం వల్ల వ్యాజ్యదారులకు సమయం, న్యాయపరమైన ఖర్చులు ఆదా అవ్వడమే కాకుండా, ఇరుపక్షాల మధ్య వివాదాలకు సామరస్యపూర్వక పరిష్కారం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన వ్యక్తులకు జిల్లా న్యాయ సేవల అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని వారు నొక్కిచెప్పారు. తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఆ అథారిటీని సంప్రదించాలని ప్రజలను కోరారు. పరిష్కరించబడిన కేసులకు సంబంధించిన లోక్ అదాలత్ అవార్డులను ఆయా వ్యాజ్యదారులకు అందజేశారు. తమ కేసులు వేగంగా పరిష్కారం కావడం పట్ల అవార్డు గ్రహీతలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌరవనీయ ఇన్‌చార్జ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం.ఎస్.ఎం. అర్చన కుమారి మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరగా, సామరస్యపూర్వక వాతావరణంలో పరిష్కరించవచ్చని, తద్వారా సంబంధిత పక్షాలకు సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. తమ వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలను కోరారు. శ్రీమతి నాంపల్లి జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ (సెషన్స్ డివిజన్) కార్యదర్శి ఎ. శ్రీదేవి సమావేశానికి అధ్యక్షత వహించి, సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె లోక్ అదాలత్ ప్రాముఖ్యతను, ప్రజలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలను వివరించారు. రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, ఇరుపక్షాలకు సంతృప్తికరమైన ఫలితం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. అర్హులైన వ్యక్తులు ఉచిత న్యాయ సహాయ సేవలను వినియోగించుకోవాలని కూడా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జె. విక్రమ్ (4వ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి), శ్రీ ఎం. శ్రీనివాస్ (అదనపు పోలీస్ కమిషనర్, హైదరాబాద్), శ్రీ ఎ. రామ్ రెడ్డి (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, హైదరాబాద్), శ్రీ ఆర్. బలరాజ్ గౌడ్ (అధ్యక్షులు, వీజజదీ నాంపల్లి) మరియు శ్రీమతి ఎ. శ్రీదేవి (కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ, సెషన్స్ విభాగం, నాంపల్లి, హైదరాబాద్) తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం,
సెప్టెంబర్ 13, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# న్యాయ సేవా సదనం భవనములో "జాతీయ లోక్ అదాలత్"














**వరంగల్ తేదీ:12.09.2026**
జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన మూడవ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్ పర్సన్స్ బి.వి.నిర్మలా గీతాంబ, యం.రామకృష్ణ సునీత అనగా తేదీ:12.09.2026 రోజున న్యాయ సేవా సదనం భవనములో "జాతీయ లోక్ అదాలత్" ను ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్.శ్వేత, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - కార్యదర్శి కందుకూరి పూజ, ఇతర న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. ఉపేందర్, సి.హెచ్.రామక్రిష్ణ మరియు డి.సి.పి. ధార కవిత, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చకిలం ఉపేందర్, చొల్లేటి రామకృష్ణ, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించబడిన కేసుల వివరాలు సాయంత్రం తెలియపరుస్తామని తెలిపారు. ఇట్లుజిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ మరియు హనుమకొండ.

## శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు



**ఇల్లందు ప్రతినిధి :-**ఖమ్మం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో గణేష్ చతుర్థి వేడుకలను శనివారం భక్తిశ్ర ద్ధలతో, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వ హించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణహిత గణపతి విగ్రహాలను తయారు చేసి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మట్టి, సహజసిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన ఎకో-ఫ్రెండ్లీ గణపతి విగ్రహాల ద్వారా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు రసాయన రంగుల వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై విద్యార్థులు సందేశాన్ని అందించారు.
విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ, మన సంప్రదాయాలను పాటిస్తూనే ప్రకృతిని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పాఠ శాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమ ం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాయుతమైన ఆలోచనలను పెంపొం దిం చారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ నీరజ, కోఆర్డినేటర్లు, ప్రైమరీ ఇన్‌చార్జ్ కల్యాణి, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 13 వార్డు లో స్వంత ఖర్చుతో శుభ్రత పనులు చేపట్టిన మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి





**ఇల్లందు ప్రతినిధి :-** ఇల్లందు మున్సి పాలిటీ పరిధిలోని 13వ వార్డులో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు వేశారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, తన సొంత ఖర్చుతో జేసీబీని ఏర్పాటు చేసి వార్డులోని ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొ క్కలు, ముళ్ల పొదలు, పేరుకుపోయిన చెత్తను తొలగించి శు భ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు.
వార్డులో పరిశుభ్రమైన వాతావరణం కల్పిం చాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సాం బమూర్తి సేవా భావాన్ని అభినందించారు. ప్రజ ల సమస్యల పట్ల బాధ్యతగా స్పందిస్తూ, స్వంత ఖర్చుతో శుభ్రత పనులు చేపట్టడంతో ప్రజలు అభినందనలు తెలిపారు.

# వరుస సెలవులతో బ్యాంకులు బంద్.. నగదు కోసం ప్రజల అవస్థలు




**వరంగల్ తేదీ:12.09.2026**
బ్యాంకు ఉద్యోగుల సమ్మె,రెండో శనివారం, వినాయక చవితి, ఆదివారం సెలవులు.. పలుచోట్ల పనిచేయని ఏటీఎంలువరుసగా నాలుగు రోజులపాటు బ్యాంకులకు సెలవులు రావడంతో నగదు అవసరమైన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం సెకండ్ సాటర్డే కావడంతో బ్యాంకులకు సెలవు కాగా, ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయకపోవడం, మధ్యలో వినాయక చవితి పండుగ రావడంతో నగదు లావాదేవీలకు అంతరాయం ఏర్పడింది. దీంతో అత్యవసరంగా నగదు అవసరమైన ప్రజలు ఏటీఎంలను ఆశ్రయిస్తున్నారు.పండుగ సందర్భంగా పూలు, పూజా సామగ్రి, వినాయక విగ్రహాలు, నిత్యావసర సరుకులు, ఇతర వస్తువుల కొనుగోళ్లకు ప్రజలకు నగదు అవసరం పెరిగింది. అయితే పట్టణంలోని కొన్ని ఏటీఎంలలో నగదు అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులు ఒక ఏటీఎం నుంచి మరో ఏటీఎంకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరికొన్ని చోట్ల ఏటీఎంలు పనిచేయకపోవడం, నగదు అయిపోవడంతో ప్రజలు నిరాశకు గురవుతున్నారు.సాధారణ రోజుల్లో డిజిటల్ చెల్లింపులు చేస్తున్నప్పటికీ చిన్న వ్యాపారాలు, పండుగ సందర్భంగా కొనుగోళ్లు చేసే కొందరు వినియోగదారులకు నగదు తప్పనిసరి అవుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలు నగదు కోసం ఏటీఎంలపై ఆధారపడుతున్నారు. బ్యాంకులు వరుస సెలవుల్లో ఉండటంతో ఏటీఎంలలో నగదు నింపే ప్రక్రియపై కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏటీఎంలలో ముందస్తుగా తగినంత నగదు నిల్వ చేయాలని, సెలవుల సమయంలో కూడా ఏటీఎంలు నిరంతరం పనిచేసేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పండుగ సమయంలో నగదు అవసరం ఎక్కువగా ఉండే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని బ్యాంకులు ముందుగానే ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉంచితే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని వారు పేర్కొంటున్నారు.

## అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ధర్నా

# సబ్‌స్టేషన్ ముట్టడి



**మహబూబ్ నగర్ :** అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం నాచహల్లి క్రిష్ణగిరి, పెద్ద గూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీ పంలో ఆందోళనకు దిగారు. వనపర్తి-- పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.
రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరు కుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే డీఈతో మాట్లాడించాలని రైతులు పట్టుబట్టారు. రైతులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు 13 గంటల పాటు ఎలా ంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నా మని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రైతు లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. . కాంగ్రెస్ ప్రభు త్వానికి ఓటు వేసినందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో రైతులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జడ్పీ టీసీ ధర్మనాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తుల సి రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతి ముద్దు.. రంగుల ప్రతిమలు వద్దు



**హనుమకొండ, సెప్టెంబర్ 11,**
పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను వినియోగించాలని సీనియర్ యోగా గురువు జంగా గోపాలరెడ్డి పిలుపునిచ్చారు.మహిళా వాకర్స్ అరుణారెడ్డి, తిరుమల ఆధ్వర్యంలో ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ శనివారం పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆరో రోజు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని తెలిపారు. వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు ప్రకృతి పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమలను ప్రోత్సహించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం పోస్టర్లను ప్రదర్శిస్తూ వాకర్స్‌కు అవగాహన కల్పించారు. "మట్టి గణపతి ముద్దు.. రంగుల ప్రతిమలు వద్దు" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మహిళా వాకర్స్ విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆఫ్ఘనిస్తాన్‌తో టీమిండియా టీ20



## ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం మ్యాచ్

## సవాల్‌గా మారిన తుది జట్టు ఎంపిక

శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టు ఇటీవలే జింబాబ్వే పర్యటనను దిగ్విజయంగా ముగించుకుంది. ఈ సిరీస్‌ను 3-0 తేడాతో కైవసం చేసుకుంది. అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లాండ్ లల్లో చవి చూసిన పరిపూర్ణ ఓటముల గాయాన్ని జింబాబ్వే సిరీస్ కొంతవరకు నయం చేయగలిగింది. ఇక.. మూడు టీ20 మ్యాచ్ ల సిరీస్ ఆడబోతోంది. ఆఫ్ఘనిస్తాన్ తో తలపడబోతోంది. ఈ మూడు మ్యాచ్ లకు ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం ఆతిథ్యాన్ని ఇస్తోంది. అన్ని మ్యాచ్‌లు రాత్రి 7:30 గంటలకు ప్రారంభమౌతాయి. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న టీమిండియా.. జింబాబ్వేపై సాధించిన విజయ పరంపరను కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. తుది జట్టును ఎంపిక చేయడం పెద్ద సవా వాల్‌గా మారింది. స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ జట్టులోకి తిరిగి రావడంతో ఈక్వేషన్లు మారాయి. జింబాబ్వే పర్యటనకు దూరమైన శాంసన్ ఇప్పటివరకు ఆడిన 14 మ్యాచ్‌ల్లో 180.99 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 400 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీమిండియా ఓపెనింగ్ స్థానం కోసం గట్టి పోటీ నెలకొంది. జింబాబ్వే సిరీస్‌లో వరుసగా రెండు హాఫ్ సెంచరీలు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అందుకున్న వైభవ్ సూర్యవంశీ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపే అవకాశం ఉంది. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రస్తుత ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. గత మూడు మ్యాచ్‌ల్లో అతను కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. మొదటి మ్యాచ్‌లో అభిషేక్ రాణించకపోతే, మిగిలిన రెండింటికీ సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా పంపే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా ఓపెనర్ రేసులో ఉన్నాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్‌పై 270 పరుగుల రికార్డు ఇన్నింగ్స్‌తో ఇషాన్ తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. దీంతో అతను నాలుగో స్థానంలో ఆడే అవకాశాలు ఉన్నాయి. ఇక మిడిల్ ఆర్డర్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ జట్టుకు వెన్నెముకగా నిలవనున్నారు. ఆల్‌రౌండర్ కోటాలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై తర్జన భర్జన జరుగుతోంది. శివమ్ దూబె, నితీష్ కుమార్ రెడ్డిల్లో ఒకరికి అవకాశం దక్కొచ్చు. ఎవరిని ఆడిస్తారనేది పిచ్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. బ్యాటింగ్ డెప్త్ పెంచాలనుకుంటే దూబె వైపు, బౌలింగ్ ఆప్షన్ వైపు మొగ్గు చూపితే నితీష్ రెడ్డిని ఎంపిక చేసే అవకాశం ఉంది. బౌలింగ్ విభాగంలో మేనేజ్‌మెంట్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై దృష్టి సారించింది. అర్షదీప్ సింగ్, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ ఈ మ్యాచ్ లో కీలకం కానున్నారు.

# హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా సిరాజ్



రంజీ ట్రోఫీ కొత్త సీజన్‌కు హైదరాబాద్ జట్టు కొత్త ఉత్సాహంతో సిద్ధమవుతోంది. భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జట్టు పగ్గాలు అప్పగించింది హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ). 2026-27 సీజన్‌లో హైదరాబాద్‌కు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో త్రిపురతో హైదరాబాద్ తలపడనుంది. హైదరాబాద్ ఎలైట్ గ్రూప్-బిలో ఉంది. సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోం, త్రిపుర ఈ గ్రూపులో ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో వేగం చూపలేకపోయాడు. సాధారణంగా గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతడు.. అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్‌అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని చెప్పాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో మాత్రం సిరాజ్ తిరిగి లయ అందుకున్నాడు. శ్రీలంక నుంచి వచ్చిన కొన్నిరోజులకే చెన్నై మ్యాచ్ ఆడినా.. దేశం తరఫున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు. జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాలు ఉంది. నాయకత్వంతో పాటు బంతితోనూ సత్తా చాటేందుకు అతడికి రంజీ సీజన్ మంచి అవకాశం కానుంది.

# 309 ఇన్నింగ్స్‌ల్లో 69వ అర్ధశతకం



## చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్ కెప్టెన్ రూట్

రెడ్ బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ రన్‌మెషీన్ జో రూట్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ బాదడం ద్వారా రూట్ తన కెరీర్‌లో 69వ టెస్టు ఫిఫ్టీని నమోదు చేసుకున్నాడు.

సచిన్ టెండూల్కర్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 ఫిఫ్టీలు సాధించగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కును దాటేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో జో రూట్ మరో భారీ మైలురాయిని చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 1000 ప్లస్ టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర పుటలకెక్కాడు. ఒకే వేదికపై నిలకడగా పరుగులు రాబడుతూ ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన రూట్, ఈ మైదానంలో ఇంగ్లాండ్‌కు అనేక చారిత్రాత్మక విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వేర్వేరు క్రికెట్ వేదికల్లో 1000 కంటే ఎక్కువ టెస్టు పరుగులు సాధించిన ప్రపంచంలోనే మూడో క్రికెటర్‌గా జో రూట్ నిలిచాడు. గతంలో లార్డ్స్ (2203 రన్స్), మాంచెస్టర్ (1128 రన్స్), ది ఓవల్ (1050 రన్స్) మైదానాల్లో వెయ్యికి పైగా పరుగులు చేసిన రూట్, ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్ (1000ం రన్స్)ను కూడా ఆ జాబితాలో చేర్చాడు. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కల్లిస్, ఆస్ట్రేలియా గ్రేట్ రికీ పాంటింగ్ మాత్రమే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు రూట్ వారి సరసన నిలిచాడు.కాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్.. 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక ఇంగ్లాండ్, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఇంగ్లాండ్‌కు చెందిన ఓలీ రాబిన్సన్, పాక్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ నిలిచారు.

# బుమ్రాను ఎదుర్కొనేందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి

## - ధీమా వ్యక్తం చేసిన ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్

గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వస్తున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవడానికి తమ వద్ద ప్రత్యేక వ్యూహాలున్నాయని ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం (సెప్టెంబరు 13) అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్న తొలి టీ20కి ముందు జద్రాన్ మీడియాతో మాట్లాడాడు. బుమ్రా రాకతో భారత బౌలింగ్ విభాగం పటిష్ఠంగా మారినప్పటికీ, అతడిని సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాడు. "జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. నాకు ఇష్టమైన ఫాస్ట్ బౌలర్ కూడా అతడే. అయితే మేం ఏ విషయాన్నీ క్లిష్టంగా మార్చుకోం. అతడి కోసం మా వద్ద మంచి ప్రణాళిక ఉంది. అతడి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలనే దానిపై స్పష్టమైన అవగాహనతో ఉన్నాం. బుమ్రాతో పాటు భారత జట్టుపైనా మెరుగైన ప్రదర్శన చేస్తామని ఆశిస్తున్నాం" అని జద్రాన్ తెలిపాడు. టీమిండియా యువ సంచలనం, లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించామని జద్రాన్ వెల్లడించాడు. "ఐపీఎల్‌లో అతడిని ఎదుర్కొన్న మా జట్టు ఆటగాళ్ల నుంచి కీలక సమాచారం సేకరించాం. ఇప్పటికే అతడి వీడియోలను విశ్లేషించాం. సరైన సమయంలో సరైన ప్రణాళికలను అమలు చేయడంపైనే మా దృష్టి ఉంది" అని వివరించాడు. భారత్‌లో ఆడటం తమకు కొత్తేమీ కాదని, ఇక్కడి పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉందని జద్రాన్ అన్నాడు. "గతంలో టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్‌లతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాం. 2024లో బెంగళూరులో జరిగిన టీ20లో రెండు సూపర్ ఓవర్ల వరకు మ్యాచ్ సాగింది. భారత్‌పై మేం ఎప్పుడూ మెరుగైన క్రికెట్ ఆడాం. అయితే ఇప్పటివరకు వారిపై సిరీస్ గెలవలేదు. ఈసారి ఆ రికార్డును బద్దలు కొట్టి సిరీస్ గెలవడమే మా లక్ష్యం" అని పేర్కొన్నాడు. రషీద్ ఖాన్ నుంచి టీ20 కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించడంపై మాట్లాడుతూ, తమ మధ్య మంచి అవగాహన ఉందని, ఇది జట్టుకు మేలు చేస్తుందని తెలిపాడు. కొత్త కోచ్ రిచర్డ్ పైబస్ మార్గదర్శకత్వంలో జట్టు మరింత మెరుగవుతోందని, గతంలో తాము బలహీనంగా ఉన్న అంశాలపై దృష్టి సారించి మెరుగుపరుచుకుంటున్నామని వివరించాడు. భారత గడ్డపై వారికే ఆతిథ్యమివ్వడం తమ క్రికెట్ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం అని జద్రాన్ అభివర్ణించాడు. కెప్టెన్‌గా ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, సరైన సమయంలో సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలనే దానిపై దృష్టి పెడుతున్నానని, ఈ కొత్త బాధ్యతను ఆస్వాదిస్తున్నానని అన్నాడు.



# చెన్నై యాజమాన్యం క్లారిటీతో తెరపడిన ఉత్కంఠ

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో ధోనీ వాటాలు కోరారనే ప్రచారం క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఈ ఊహాగానాలపై సీఎస్కే యాజమాన్యం అధికారికంగా స్పందిస్తూ స్పష్టత ఇచ్చింది. అదే సమయంలో కొత్త కోచ్ ఎంపిక, రాబోయే ఐపీఎల్ వ్యూహాలపై కూడా కీలక సమాచారం వెలువడింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో వాటాలను కొనుగోలు చేయడానికి ధోనీ ఆసక్తి చూపించారని, అయితే ఆయన పెట్టిన షరతులకు యాజమాన్యం అంగీకరించలేదని కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ ప్రచారంపై సీఎస్కే పెద్ద అధికారి ఒకరు తీవ్రంగా స్పందించారు. ధోనీ నుంచి అలాంటి ప్రతిపాదన ఏది తమ వద్దకు రాలేదని, ఆయనతో దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఎన్ శ్రీనివాసన్‌తో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారో లేదో తమకు తెలియదని వివరించారు. గతంలో సీఎస్కే షేర్లు ప్రైవేట్ విక్రయానికి అందుబాటులో ఉన్న సమయంలో ధోనీ కొన్ని షేర్లను కొనుగోలు చేసిన మాట నిజమేనని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి. ఈ షేర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించబడవు కాబట్టి ప్రైవేట్‌గానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ధోనీ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నప్పటికీ, మొత్తం ఫ్రాంచైజీ వాటాతో పోలిస్తే అది చాలా చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం శ్రీనివాసన్ కుటుంబం వద్దే 55 శాతానికి పైగా ప్రైవేట్ వాటాలు భద్రంగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ధోనీ సెప్టెంబర్ 22 నాటికి భారత్‌కు తిరిగి రానున్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న వెంటనే ఐపీఎల్ 2027 వేలానికి సంబంధించి, అలాగే ఆటగాళ్ల ట్రేడింగ్, బదిలీలపై సీఎస్కే యాజమాన్యం ఒక కీలక సమావేశం నిర్వహించనుంది. ప్రధానంగా సీఎస్కే కొత్త హెడ్ కోచ్ ఎంపికలో ధోనీ పాత్ర అత్యంత కీలకం కానుంది. ఒక విదేశీ దిగ్గజ ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అభిమానుల్లో ఎన్నో సందేహాలు ఉన్నప్పటికీ ధోనీ, సీఎస్కే బంధం ఎప్పటిలాగే బలంగా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో జరగబోయే సీఎస్కే సమావేశం తర్వాత కొత్త కోచ్ ఎవరనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.



# నా సినిమాలను నేను చూడలేను: ప్రీతి జింటా

ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.

తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సిండ్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.

# రచ్చ లేపడానికి రెడీ..

## ఒక్క పోస్టుతో 'స్వయంభూ'పై అంచనాలు పెంచేసిన నిఖిల్



యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ చిత్రం 'స్వయంభూ'పై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై నిఖిల్ తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ పంచుకున్నారు. ఒకే సినిమా కోసం 175 రోజులు షూటింగ్ చేయడం, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉండటం తన కెరీర్‌లో ఇదే తొలిసారని ఆయన తెలిపారు. మంచి ప్రయత్నాలకు సమయం పడుతుందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని స్పష్టం చేశారు.ఈ మేరకు నిఖిల్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ""స్వయంభూ' ఒక పాన్ ఇండియా చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మంచి పనులకు సమయం పడుతుంది. మేము దాదాపు ఆ దశకు చేరుకున్నాం. ఒకే సినిమా కోసం 175 రోజులు షూట్ చేస్తానని, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉంటాయని నేను ఎప్పుడూ ఊహించలేదు. కానీ... రచ్చ లేపడానికి రెడీ. త్వరలోనే విడుదల తేదీ ప్రకటన ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.ఇటీవల హీరోయిన్ సంయుక్త పుట్టినరోజు సందర్భంగా, ఆమె పోషిస్తున్న 'భూమి' పాత్రకు సంబంధించిన ఒక బీటీఎస్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె పడిన కష్టం స్పష్టంగా కనిపించింది. ఈ సినిమా కోసం సంయుక్త ఎంతో ధైర్యంగా ఒక ప్రమాదకరమైన స్టంట్ చేశారని దర్శకుడు భరత్ కృష్ణమాచారి గతంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లిలో చిత్రీకరించిన ఒక సన్నివేశంలో, కింద నది ప్రవహిస్తుండగా కేవలం ఒకే ఒక్క హార్నెస్ సాయంతో ఆమె రెండు రోజుల పాటు తాడుపై వేలాడుతూ పర్వతాన్ని అధిరోహించారని వివరించారు.ఈ సినిమా కోసం హీరో నిఖిల్ కూడా వియత్నాం వెళ్లి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. రెండు చేతులతో కత్తి యుద్ధం చేయడంలో ఆయన ప్రావీణ్యం సంపాదించారు.

కేవలం హీరో, హీరోయిన్లు మాత్రమే కాకుండా సినిమాలో నటించిన వందలాది మంది సహాయ నటీనటులకు కూడా వియత్నాం నుంచి వచ్చిన నిపుణులతో కత్తి యుద్ధంలో శిక్షణ ఇప్పించారు

. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో దాదాపు 60 రోజుల పాటు భారీ క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించారు.

# విడుదలకు ముందే 'స్పిరిట్' పై రగడ..

## రివ్యూవర్స్‌కు సందీప్ వంగా సోదరుడి సవాల్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న 'స్పిరిట్' చిత్రంపై అప్పుడే ఓ కొత్త వివాదం రాజుకుంది. సినిమా విడుదల కాకముందే, సినీ విమర్శకులను ఉద్దేశించి సందీప్ సోదరుడు, చిత్ర నిర్మాతల్లో ఒకరైన ప్రణయ్ రెడ్డి వంగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. 'స్పిరిట్' సినిమాను తమ రివ్యూలతో 'చంపేయండి' చూద్దాం అంటూ ఆయన బహిరంగంగా సవాల్ విసిరారు.

ఇటీవల ఆయన నిర్మాణంలో వచ్చిన 'రోమాంచకం' చిత్రానికి మిశ్రమ స్పందన లభించిన నేపథ్యంలో ప్రణయ్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక సినిమాను తెరకెక్కించడానికి పడే కష్టం తెలియకుండా విమర్శకులు సులభంగా రివ్యూలు రాస్తున్నారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

"మీరు నిర్మాణ రంగంలోకి వస్తేనే ఒక దర్శకుడు కథను తెరపైకి తీసుకురావడానికి ఎంత కష్టపడతాడో, ఎన్ని సమస్యలు ఎదురవుతాయో తెలుస్తుంది" అని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే తమ తదుపరి భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్' గురించి ప్రస్తావిస్తూ.. "వారికి నిజంగా సత్తా ఉంటే, 'స్పిరిట్' విడుదలైనప్పుడు చూద్దాం. ఆ సినిమా రిలీజ్ అయ్యాక దాని స్పిరిట్‌ను 'కిల్' చేయడానికి ప్రయత్నించండి, అప్పుడు చూసుకుందాం" అని ప్రణయ్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.

'స్పిరిట్' సినిమా విషయానికొస్తే.. ప్రభాస్–సందీప్ వంగా కలయికలో వస్తున్న తొలి చిత్రమిది. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఈ చిత్రంలో కథానాయికగా 'యానిమల్' ఫేమ్ తృప్తి డిమ్రీని ఖరారు చేశారు. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉంటే.. సల్మాన్ ఖాన్ సినిమాతో పోటీని తప్పించుకోవడానికి 'స్పిరిట్' విడుదల 2027 ఈద్ నుంచి వాయిదా పడుతుందని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని చిత్ర నిర్మాణ సంస్థ టీ–సిరీస్ కొట్టిపారేసింది. "సినిమా విడుదల తేదీలో ఎటువంటి మార్పు లేదు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే షూటింగ్ జరుగుతోంది. 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా 'స్పిరిట్' ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని టీ–సిరీస్ ప్రతినిధి స్పష్టం చేశారు.




# రామ్ పోతినేని సినిమాలో హీరోయిన్‌గా సంయుక్త

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఐ=ూూా23'. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు చిత్రబృందం తెరదించింది. ప్రముఖ నటి సంయుక్తను కథానాయికగా ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడటం విశేషం.సంయుక్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాజెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు.

నియో–నోయర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రానికి సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు కనిపించని సరికొత్త అవతార్‌లో రామ్ ఈ సినిమాలో అలరించనున్నారని, నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా ఈ చిత్రం ఆయన కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి.

# పెళ్లి గుర్తుగా పురుషులు కూడా ఏదైనా ధరించాలి: నటి నమిత



ఒకప్పుడు దక్షిణాది చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి నమిత... పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా వివాహ వ్యవస్థ, మహిళలపై అమలవుతున్న సంప్రదాయ నిబంధనలపై చేసిన వ్యాఖ్యలతో మరోసారి చర్చల్లో నిలిచారు. వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల జీవితాలను, భావోద్వేగాలను కలిపే సమానమైన బంధమని... అలాంటప్పుడు పెళ్లికి సంబంధించిన నియమాలు, బాధ్యతలు కేవలం మహిళలకే ఎందుకు పరిమితం కావాలని ఆమె ప్రశ్నించడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.వివాహ ఆచారాల గురించి మాట్లాడుతూ... పెళ్లి తర్వాత మహిళలు ఎలా ఉండాలి, ఏం ధరించాలి, ఏయే సంప్రదాయాలను పాటించాలి అనే విషయంలో సమాజంలో ఎన్నో నియమాలు ఉంటాయని నమిత అన్నారు. కానీ పురుషుల విషయంలో ఇలాంటి నిబంధనలు, ఆంక్షలు చాలా తక్కువగా ఉండటం సరైనది కాదని... మారుతున్న కాలానికి అనుగుణంగా అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వివాహానికి గుర్తుగా మహిళలు మాత్రమే తాళిబొట్టు ఎందుకు ధరించాలని, పెళ్లయిందనే గుర్తింపుగా పురుషులు కూడా ఏదో ఒక గుర్తును ఎందుకు ధరించకూడదని ఆమె అన్నారు.నమిత చేసిన ఈ వ్యాఖ్యలకు సోషల్ మీడియాలో నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఆధునిక కాలంలో భార్యాభర్తలిద్దరికీ సమాన హక్కులు, ప్రాధాన్యత ఉండాలని కోరుకునే కొందరు నెటిజన్లు ఆమె వ్యాఖ్యలను సమర్థిస్తుండగా... మరికొందరు మాత్రం తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాల ప్రాధాన్యతను అర్థం చేసుకోకుండా ఇలా ప్రశ్నించడం సరికాదని విమర్శలు గుప్పిస్తున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com